17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
ఆదివారం | 10 డిసెంబరు 2023 | పేజీలు 10

## వైభవంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి పల్లకి సేవ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ వేడుకగా నిర్వహించారు. ఆలయ అధికారి కె. విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే శ్రీ లక్ష్మీనరసిం హస్వామి వారికి విశిష్ట పూజలు జరిపారు. ఆలయ మూలమూర్తికి పంచామృతాభిషేకం, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాల ను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి వారి ఉత్సవమూ ర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిలో కొలువు తీర్చారు. సతీ సమేత శ్రీవారి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు జరిపి భాజా భజంత్రీలు నడుమ స్వామి వారిని ఆలయము చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. తదుపరి నరసిం హస్వామి వారికి ప్రాకారోత్సవం నిర్వహించి తదనంతరం భక్తుల దర్శనార్థం ఉత్సవమూర్తులను ఆలయ ముఖ మంటపం వద్ద కొలువు తీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావ్, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నాగేంద్ర, నరసింహులు, సమస్త భక్తులు పాల్గొన్నారు.



## పేదోడి కల సాకారం అంటే ఇదేనేమో.!

**అర్హులైన ప్రతి పేదవారికీ భూ పంపిణీ : ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి**

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** ప్రతి పేదవాడికీ భూమిని పంపిణీ చేయాలని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. నార్పల మండల కేంద్రంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ స్థాయి భూ పంపిణీ కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. 424 ఎకరాలకు సంబంధించిన పట్టాలను 302 మందికి అందజేశారు. 2003 ముందు ఇచ్చి అసైన్మెంట్ అయిన 1413 ఎకరాలకు సంబంధించిన 708 మందికి నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించి అమ్ముకునే హక్కు పత్రాలను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనుభవజ్ఞుడినని చెప్పుకునే చంద్రబాబు నాయుడు పేదవారికి భూహక్కు కల్పించాలనే ఆలోచన ఎందుకు రాలేదని ప్రశ్నించారు.

మిగతా 03 ››



- లో ఓల్టేజ్ సమస్య లేకుండా పూర్తి స్థాయిలో విద్యుత్
- ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన గుమ్మగట్ట ప్రజలు
- నాలుగు గ్రామాలకు విద్యుత్ సమస్యను తీర్చిన కాపు
- రూ.3కోట్లతో 33/11 కెవి సబ్ స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

## రైతులకు నిరంతరాయంగా విద్యుత్.. మా ప్రభుత్వ ఘనతే!!

**ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి**

04 పేజీలో

రైతులకు నిరంతరాయంగా తొమ్మిది గంటల విద్యుత్తును అందించిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి తెలియజేశారు.

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని గుమ్మఘట్ట మండలం 75 వీరాపురం గ్రామంలో రూ.3 కోట్ల వ్యయంతో నూతన సబ్ స్టేషన్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పవర్ అందించిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందని తెలియజేశారు. విద్యుత్ సరఫరా లో కూడా పూర్తిస్థాయి నాణ్యత కలిగిన విద్యుత్‌ను అందించామన్నారు. దీనికోసం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున సబ్ స్టేషన్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా లో వోల్టేజ్ సమస్యను పూర్తిస్థాయిలో నిరోధించేందుకు ప్రత్యేకంగా అధిక లోడు కలిగిన ట్రాన్స్ఫార్మర్లను అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు. లో వోల్టేజ్ సమస్య అంతరాయాలు కలిగిన విద్యుత్ సరఫరాలో ఎలాంటి అవాంతరాలు లేకుండా పూర్తి స్థాయిలో విద్యుత్తు అందించేందుకు అన్ని ఏర్పాట్లు

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ

**- పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన ఎస్పీ**



**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి డాక్టర్ జస్టిస్ శ్రీ కె.మన్మధరావు ను జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ శనివారం స్థానిక ఆర్,బి అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.




## ఎమ్మెల్యే, డిఎస్‌పి కుట్రతో సిఐని సస్పెండ్ చేయించారు

**మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ధ్వజం**

ఎమ్మెల్యే పెద్దారెడ్డి డి.ఎస్.పి గంగయ్య కుట్రపన్ని సీఐ హమీద్ ఖాన్‌ను పొమ్మనలేక పొగ పెట్టారని మాజీ ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

02

**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** శనివారం ఆయన సీఐ హమీద్ ఖాన్ సస్పెండ్ అంశానికి సంబంధించి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే డీఎస్పీల కుట్రలో భాగంగానే ఈ మొత్తం వ్యవహారం కొనసాగిందని ఆయన మండిపడ్డారు. ఇప్పుడు మీ కోరిక తీరిందా అంటూ వారిపై వ్యంగ్యాస్త్రాలను విసిరారు. తనను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురిచేయాలనే ఉద్దేశంతో హమీద్ ఖాన్ ను ఇక్కడికి పోస్టింగ్ ఇప్పించుకున్నారని తనకు హమీద్ ఖాన్ సరిపోదనే వ్యక్తిగత విభేదాలు లేవని వారి కుట్రలో

## నేడు బలిజల కార్తీక వనభోజన మహోత్సవం



గుత్తి, మేజర్ న్యూస్ : గుత్తి పట్టణం తాడిపత్రి రోడ్డులో ఉన్న స్పందన పక్షన్ హెూల్ సమీపంలో జేజే కాలనీ నందు శ్రీకృష్ణ దేవరాయ జలిజ సంఘం వెల్ఫేర్ సోసైటి ఆద్వర్యంలో ఆదివారం కార్తీక వనబోజన మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీకృష్ణ దేవరాయ బలిజ సంఘం వెల్ఫేర్ సోసైటి గౌరవ ఆద్యక్షులు పగడాల వెంకటరమణ ఆద్యక్షులు మురకల రమణ శనివారం ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్రమైన కార్తీక మాసం పురష్కరించుకోని గుత్తి మండలం బలిజల కుటుంబాలతో పాటు వారి శ్రేయేభిలాషులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాక్షులు శ్రీకరం గోవిందురాజులు. ఆదినేని రామాంజినేయులు, జనరల్ సెక్రటరీ పాపిలి రామనాయుడు, ట్రెజరర్ డీ ఎన్ మంజూనాథ, జాయింట్ సెక్రటరీ తోట ఈశ్వర్ రాయల్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గండికోట రఘువీరా, ప్రసాద్, రాయల్, రాగినేని విశ్వమెహన్, శ్రీకరం వేంకటేశ్వర్లు, చిరంజీవి తో తదితరులు పాల్గొన్నారు.

## చేనేపల్లి గ్రామంలో ఫివర్ క్యాంపు ఏర్పాటు



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండలం చేనేపల్లి గ్రామంలో వైద్య అధికారుల ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది ఫివర్ క్యాంప్‌ను ఏర్పాటు చేశారు. ఈ క్యాంప్‌లో గ్రామస్తులు దాదాపు 30 మంది వరకు వచ్చి ఆరోగ్య సమస్యలు తెలపగా వారికి తగిన చికిత్సలు చేసి మందులు పంపిణి చేసినారు. ఈ క్యాంపు వాతావరణం మార్పులు భాగంగా సీజనల్ వ్యాధులు వస్తున్నా సందర్భంలో ముందుస్తూగా సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా వంటి వ్యాధుల పట్ల అవగాహన కల్పించడం జరిగింది. అందులో భాగంగా ప్రజలు విష జ్వరాలకు బలికాకుండా ఇంటి చుట్టుపక్కల మురుగునీరు నిల్వ ఉంచకుండా జాగ్రత్త వహించాలని, నీటిని నిల్వ చేసే పాత్రలను శుభ్రపరిచి వాటిపై మూతలు ఉంచాలని, దోమల నియంత్రణ మందులు మరియు దోమతెరలు ఉపయోగించాలని, దోమకాటు బారిన పడకుండా పొడుగు దుస్తులను ధరించాలని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఒక రోజుకు మించి తీవ్ర జ్వరంతో బాధపడుతుంటే డాక్టర్ను సంప్రదించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అక్కడ ఉన్న వైద్య సిబ్బంది తెలియజేయడం జరిగింది. ఇందులో భాగంగా రక్త పరీక్షలు మలేరియా మరియు డెంగ్యూ రాపిడ్ టెస్టులు చేయడం జరిగింది. సాధారణ జబ్బులకు మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్స్ గోవిందప్పు, గోపి, ఎంఎల్‌హెచ్‌పి నరేష్, ఎఎన్ఎం ఆశాలు, పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



పరిగి, మేజర్ న్యూస్ : పరిగి మండలంలోని సేవా మందిర్ పరిధిలోని కేటీ శ్రీధర్ నివాసంలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేకును కట్ చేసి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను జరిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఏపీ రైతు సంఘం మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం లోని ఐటీయూసీ ఆఫీస్ నందు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కమిటీ సమావేశం బాలస్వామి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా జేవీ రమణ ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హాజరైయ్యారు. ఈ సందర్భంగా జేవి రమణ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లాలో ఖరీఫ్ సీజన్లో రైతులు పెట్టిన పంటలు సరైన సమయంలో వర్షాలు రానందున పూర్తిగా నష్టపోవడం జరిగినదని, పండిన అరాకోర పంటలకు



మార్కెట్ సౌకర్యం లేక మధ్య దళారుల ద్వారా పూర్తిగా నష్టపోవడం జరిగినదని, ప్రభుత్వం కరువు సహాయ చర్యలు ఇంతవరకు చేపట్టినందున రైతులు వలసలు బాట పట్టినారని కావున రైతులను ఆదుకునే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న సాగు సాయమను పెంచాలని, రైతులకు ఇస్తున్న రూ.13500లు ఏ మాత్రం సరిపోవడం లేదని, కావున సాగు సాయమును పెంచాలని హంద్రీనీవా కాలువ ద్వారా చెరువులను పూర్తిస్థాయిలో నింపాలని, విత్తనాలను ఎరువులను క్రిమిసంహారక మందులను ఉచితంగా అందించాలని ఆయన డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సోమందపల్లిలో మండల కమిటీని ఏర్పాటు చేయడం జరిగినది. మండల అధ్యక్ష కార్యదర్శులుగా బి ఆంజనేయులు, తిమ్మయ, ఉపాధ్యక్షులుగా సంజీవప్ప, సహాయ కార్యదర్శి ఆంజనేయులు, కమిటీ సభ్యులుగా నరసింహులు ఏకగ్రీవంగా ఎన్నిక ఈ కార్యక్రమంలో చేనేత ర్మిక సంఘం కార్యదర్శి అశోక్, ఉపాధ్యక్షులు నాగరాజు, అంజన్ రెడ్డి, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఆసుపత్రుల్లో

# కాన్పులు సురక్షితం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : గర్భవతులకు ఇంటి వద్ద కాన్పులు అంత శ్రేయస్కరం కాదని, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు సురక్షితమని డాక్టర్ మనోజ్ఞ అవగాహన కల్పించారు. మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో లభించే వైద్య సేవలపై అవగాహన కల్పించారు. సిహెచ్ఓ నాగ రంగయ్య, సూపర్వైజర్ శేఖర్ గర్భవతులకు సమతుల పోషకాహారం ఆవశ్యకతను వివరించి, వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశా నిర్దేశం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో చౌకగా లభించే అధిక పోషక విలువలు కలిగిన తాజా ఆకుకూరలు, పండ్లు, తృణధాన్యాల ను ఆహారంగా తీసుకోవాలన్నారు. ఆడ, మగ అన్న సమాన భావన ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని, లింగ వివక్ష నేరమని, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం పట్ల అవగాహన కల్పించారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉండాలంటే క్రమం తప్పకుండా పోషకాహారంతో పాటు మానసిక ప్రశాంతత అవసరమని సూచించారు. ల్యాబ్ టెక్నీషియన్ రాణి ఎస్టర్ గర్భిణీ స్త్రీలకు మధుమేహం, హెచ్ఐవి, రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. స్టాఫ్ నర్సులు సరస్వతి, సునీత, జీనతున్నిసా వారికి ఎత్తు, బరువు , బిపి, షుగర్ తదితర ఆరోగ్య పరీక్షలు నిర్వహించే వారు అనుసరించాల్సిన జాగ్రత్తలను వివరించారు. గర్భవతులు ఐరన్ పోలిక్ మాత్రలు తప్పకుండా తీసుకోవాలని, అయోడిన్ కలిగిన ఉప్పును వాడాలన్నారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకుంటూ ప్రసవం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని తెలిపారు. ఆశా కార్యకర్త తులసమ్మ హాజరైన గర్భవతులు, వారి సహాయకులకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, డి.ఎస్.పి కుట్రతో సిఐని సస్పెండ్ చేయించారు

మొదటి పేజీ తరువాయి

భాగంగానే అతనికి పోస్టింగ్ ఇప్పించారన్నారు. అతను పార్టీలకతీతంగా వ్యవహరించడంతో ఎమ్మెల్యే పప్పులు ఉడకలేదని ఎద్దేవా చేశారు. అతను తాడపత్రి లో ఉంటే నీ అనుచరులకు మట్కా క్రికెట్ బిట్టింగులు జరగవని తెలుసుకొని డి.ఎస్.పి తో కలిసి ఎమ్మెల్యే కుట్ర పన్ని అతనిని సస్పెండ్ చేయించారన్నారు. మీ సొంత గ్రామానికి చెందిన మట్కా బీటెర్ను సిఐ అరెస్టు చేయగా మీ గ్రామం వాసాపురం గ్రామానికి చెందిన వ్యక్తులు పట్టుబడితే సిఐ కు ఫోన్ చేసి చెప్పినా వినకపోవడం తో అతనిపై కక్షకట్టుకున్నారని ఆరోపించారు. క్రికెట్ బెట్టింగ్ లో వ్యక్తి పట్టుబడితే అతని నీ అనుచరులు నవీన్ రెడ్డి పృథ్వీ రెడ్డిలు విడిపించుకుని గోవాకు పోయిన విషయం అందరికి తెలిసిందే. దాంతోపాటు వారిపై క్రికెట్ బెట్టింగ్ పేకాట కేసు నమోదు చేయకుండా డీఎస్పీతో సిఐ పై ఒత్తిడి తెప్పించారని అన్నారు. ఎల్లనూరు రోడ్డు లోని జయ నగర్ లో అండర్ డ్రైనేజీ పనుల విషయంపై ఏపీ హైకోర్టు స్టేటస్కో విధించగా దానికి నీ కుమారుడు హర్షవర్ధన్ రెడ్డి రాత్రికి రాత్రి దగ్గరుండి పనులు చేయిస్తుంటే సిఐ హమీద్ ఖాన్ వాటిని అడ్డుకున్నారని దీంతో అతనిపై కుట్ర లో భాగంగానే సస్పెండ్ చేయించారన్నారు. డీఎస్పీ గంగయ్య నీ వద్ద ఉండే ఐడి పార్టీ సిబ్బందిని అడ్డుగా పెట్టుకొని దంధాలు నడుపుతున్నాని ఆరోపించారు. ఐడి 48 అడ్డుపెట్టుకొని అక్రమ బియ్యాన్ని తాడపత్రి సబ్ డివిజన్ పరిధిలో డివిజన్ పరిధిలో బియ్యాన్ని అక్రమంగా రవాణా చేసే వ్యక్తులతో తాడపత్రి యాడికి ఎల్లనూరు నుంచి నెల నెల డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా ఒక కానిస్టేబుల్ మట్కా కంపెనీలతో మామూలు కోసం అతనిని పెట్టుకుని ప్రతినెల మామూలుగా వసూలు చేస్తున్నారన్నారు. అక్రమ ఇసుక రవాణాలో భాగంగా ఆలూరు పెద్దపప్పూరు జూటూరు గ్రామాల్లో రాత్రి వేళల్లో తీసుకుని అక్రమంగా ఇసుకను తరలించేందుకు ప్రతినెల లక్షలలో చేతులు మారుతోందని తెలిపారు. దీంతో పాటు మరో కానిస్టేబుల్ బండరాళ్లను తరలించేందుకు మామూలుగా చేస్తున్నారన్నారు. సివిల్ పంచాయతీల కోసం ప్రత్యేకంగా ఒక కానిస్టేబుల్ మొత్తం వ్యవహారాన్ని నడుపుతున్నారన్నారు. ఇటీవల నీ శిష్యుడు చాంద్బాషా మట్కా కంపెనీ నిర్వాహకుడితో నెల మామూలు లను తీసుకుని వస్తుండగా సిఐ పట్టుకున్నాడని నీ కుట్రలో భాగంగానే అతనిని విఆర్ కు పంపమని సూచించడం జరిగిందని తెలిపారు. డీఎస్పీ అక్రమంగా సంపాదిస్తున్న డబ్బు మొత్తం తన దగ్గర మొత్తం వివరాలు ఉన్నాయని దీంతో సీఐ ఉంటే తన పప్పులు ఉడకవనే ఉద్దేశంతోనే అతనిని తాడపత్రి నుంచి పంపించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే చొరవతో డిఎస్పీ చేస్తున్న అరాచకాలను ఆపకపోతే తాను ఎన్నికల కమిషన్ ను కలుస్తానని ఆయన హెచ్చరించారు. గతంలో టిడిపి నాయకులపై అక్రమ కేసులు బనాయించి దాడులకు పాల్పడిన విఎంకే చైతన్య పెద్దారెడ్డికి తొత్తుగా వ్యవహరించాడన్నారు. ఎమ్మెల్యేకు వత్తాసు పలికితే అలాంటి పోలీసు అధికారులపై ఎలాంటి చర్యలు ఉండవని లేకపోతే ఇలాంటి వ్యవహారాలే కొనసాగుతాయని ఆయన తెలియజేశారు.

## చెన్నకేశవ స్వామికి కార్తీక మాసం పూజలు

### - అర్చకులు భాను ప్రకాష్, మకరంద బాబు, కోనేరా చార్యులు

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మి చెన్నకేశవ



స్వామి దేవాలయంలో శనివారం చివరి కార్తీక మాసం కావడంతో తెల్లవారు జాముననే స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించడం జరిగిందని అర్చకులు భాను ప్రకాష్ మకరంద బాబు కోనేరాచార్యులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వామివారికి భక్తాదులు దాతల ద్వారా వచ్చిన పూలను చక్కగా అలంకరించిన వైనం అందరిని ఆకట్టుకోవడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించామని తెలిపారు. ఉదయం ప్రాతక్కాల ఆరాధనలు పూర్తి చేసిన పిదప విశేషంగా పూలంగి సేవలు నిర్వహించి, వాద్యాల నడుమ శ్రీవారికి నవవిధ హారతులను సమర్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి వందల సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.



## ఆరోగ్యాన్ని పదిలంగా చూసుకోవాలి

### ధర్మవరం సైక్లింగ్ అండ్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని పదరంగా చూసుకోవాలని ధర్మవరం సైక్లింగ్ అండ్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు (డిసివిసి) తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల కాలేజీ గ్రౌండ్ నందు స్వచ్ఛ మైదాన్ అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిసివిసి గౌరవ అధ్యక్షులు గోరకాటి పెద్దారెడ్డి, ముఖ్య అతిథులుగా సిద్ధి రాజేష్, కౌన్సిలర్ గజ్జల శివ, మాజీ కౌన్సిలర్ ఉడుముల రామచంద్ర డిసివిసి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిసివిసి యొక్క ప్రయోజనాలు, విధి విధానాలు గూర్చి వివరించారు. అనంతరం పాఠశాల గ్రౌండ్ నందు గేట్లు ఏర్పాటు చేయడానికి అయ్యే ఖర్చు 20000 రూపాయలను విరాళం ఇచ్చిన సిద్ధి రాజేష్‌ను, డిసివిసి కమిటీ ఘనంగా సన్మానించారు. తదుపరి సాయి నగర్లో గల షిరిడి సాయి సేవా సమితి వారు 100మందికి అల్పాహారం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఫిజికల్ డైరెక్టర్ కు మున్సిపల్ శాఖ కమిషనర్‌కు శానిటరీ ఇన్స్పెక్టర్ అండ్ మున్సిపల్ సిబ్బందికి వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతిరోజు గ్రౌండ్‌కు వచ్చు క్రీడాకారులు, పాదాచార్యులు గ్రౌండ్‌ను శుభ్రపరచుకోవలసినదిగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసివిసి సభ్యులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరి ఆలయంలో ధాత్రి హెూమం, కార్తీక వనభోజనం



**రాయదుర్గం టౌన్ న్యూస్ :** రాయదుర్గం పట్టణంలోని స్వకుల సాలి సమాజం (చేనేత), శ్రీ పాండురంగ స్వామి యువజన సంఘం, శ్రీ రుక్మిణి మహిళా మండలి ఆధ్వర్యంలో శనివారం కార్తీక దామోదర నారాయణస్వామి ధాత్రి హెూమం జరిగింది. ఉసిరి చెట్టుకు, రాజరాజేశ్వరి దేవికి పూజలు నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం కార్తీక వనభోజనం జరిగాయి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్వకుల సాలి సమాజ అధ్యక్షులు కాంబ్లే నగేష్ ప్రచురించిన 2024 సంవత్సరపు క్యాలెండర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో స్వకుల సాలి సమాజానికి చెందిన ప్రతినిధులు, సమాజ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాయదుర్గంలో ఆగిపోయిన అభివృద్ధి పనులు



**రాయదుర్గం టౌన్ న్యూస్ :** వైస్ చైర్మన్ వార్డులోనే అర్థాంతరంగా ఆగిన అభివృద్ధి పనులు ప్రజాప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు. అధికారులు స్పందించకపోతే మున్సిపల్ ఆఫీస్ వద్ద దీక్ష చేపడతానని ప్రకటించిన టిడిపి నేత, మాజీ వైస్ చైర్మన్ కడ్డిపూడి మహబూబ్ బాషా రాయదుర్గం పురపాలక సంఘం పరిధిలో కొత్త సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు అటకెక్కాయి. నిర్మాణ దశలో ఉన్న పనులు సైతం ఎక్కడికక్కడ ఆగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వైస్ చైర్మన్ వలిబాషా ప్రాతినిధ్యం వహిస్తున్న 5 వ వార్డులోని చాకలివీధి, ఓభుళాచారి రోడ్డు జమ్మానుహవీధిలో రెండు నెలల క్రితం సిసి రోడ్లు, డ్రైయినేజీలు నిర్మిస్తామని ఇళ్లముందు మెట్లు ఇతర నిర్మాణాలు జెసిబిలతో తొలగించారు. ఇప్పటివరకూ మళ్లీ ఆ వీదివైపు మున్సిపల్ అధికారులు సైతం తిరిగి చూడలేదు. దీంతో ఇళ్లలోకి వెళ్లాలంటే స్థానికులు నానాయాతన పడుతున్నారు. వృద్ధులు, చిన్నారుల పరిస్థితైతే మరింత కష్టంగా మారిందని స్థానికులు తెలిపారు. డ్రైనేజీలు, రోడ్లు వేసి బాగు చేస్తారని కోరడమైనది పాల్గొన్నారు.

## బసవరాజుకు స్వాగతం పలికిన ఎంపీపీ బృందం




**అనంతపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 2024లో 175,175 సీట్లు గెలవాలని సంకల్పంతో ప్రతి ఒక్క నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతోనే అందరూ కలిసికట్టుగా పని చేయాలని పలు సందర్భాల్లో దిశా నిర్దేశం చేశారు. అన్నిటికంటే ముందుగా ప్రియతమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి అడుగుజాడల్లో నడుచుకున్నటువంటి బసవరాజు ఇడుపులపాయ నుండి ఇచ్చాపురం వరకు పాదయాత్ర చేస్తున్నారు, బసవరాజు శనివారం గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం గజరంపల్లి గ్రామ సమీపంలో వచ్చినందుకు ఎంపీపీ మురళీమోహన్ రెడ్డి మిత్రబృందం బసవరాజుకి ఘనంగా స్వాగతం పలికారు. ఎంపీపీ మురళీమోహన్ రెడ్డి బసవరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని పని మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవినీతికే తావు లేకుండా ప్రతి ఒక్క కుటుంబంలో ఏదో ఒక సంక్షేమ పథకం అందేటట్లు పరిపాలన చేస్తున్నాడు. గనుక 2024 లో కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అయితే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఉద్దేశంతోనే బసవరాజు పాదయాత్ర చేస్తున్నారని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఎద్దులపల్లి వెంకటరామిరెడ్డి, నీలూరు రమణారెడ్డి, తంబళ్లపల్లి వెంకటరామిరెడ్డి, రామరాజు పల్లి రామ శేఖర్ రెడ్డి, రామరాజు పల్లి రామేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడే బెలుగుప్పలో శ్రీ భక్త కనకదాసు జయంతి వేడుకలు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామం నందు ఆదివారం శ్రీ భక్త కనకదాస జయంతి వేడుకలు నిర్వహించబడునని కురుబ సంఘం నాయకులు తెలిపారు. స్వస్తిశ్రీ శోభకృత నామ సంవత్సరం కార్తీకమాసం బహుళ త్రయోదశి ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి మండల కేంద్రంలో ప్రతి సంవత్సరం జరుపబడు కురుబల ఆరాధ్య దైవంశ్రీ కనకదాస జయంతి వేడుకలు మేళతాళాలతో డప్పులతో శ్రీశ్రీ భక్త కనకదాస చిత్రపటం ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తామని కావున కురుబ కులస్తులు పై కార్యక్రమంలో పాల్గొని గురుదేవుల కృపకు పాత్ర కాగలరని కోరుకుంటున్నామని ఈ కార్యక్రమం శ్రీ రేవణ సిద్దేశ్వర కంబళ్ళ సొసైటీ లో ప్రారంభించబడనని కురుబ సంఘ సభ్యులు తెలిపారు. ఊరేగింపు తర్వాత వచ్చిన భక్తులకు కులస్తులకు భోజన వసతి ఉంటుందని తెలిపారు.

# లింగ నిర్ధారణ నిర్మూలనపై ప్రజల్లో అవగాహన పెంచాలి




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** లింగ నిర్ధారణ చేయడం తీవ్ర నేరమని, గర్భస్థ లింగ నిర్ధారణ పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన బాధ్యత అన్ని శాఖల అధికారుల పై ఉందని వైద్యాధికారి డాక్టర్ సర్దార్ వలి, తాసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో విజయ లలిత అన్నారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భస్థ లింగ నిర్ధారణ నిర్మూలనపై మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ లింగ వివక్ష సమాజానికి అవరోధంగా భావించాలని, ఆడ, మగ ఇద్దరు సమానమన్న భావన గ్రామస్థాయి నుంచి ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. ఆడపిల్లల సంఖ్య మగ పిల్లల కన్నా తక్కువగా ఉంటే భవిష్యత్తులో అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయని తెలిపారు. భృణ హత్యలు నేరమని, కొంతమంది తల్లిదండ్రులు మగ పిల్లల పట్ల మోజుతో గర్భంలో ఉన్నది ఆడ శిశువు అని తెలుసుకొని మృణా హత్యలకు పాల్పడుతున్నారని, అలాంటివి తీవ్రమైన నేరమని, అందుకు కఠినమైన శిక్షలు ఉన్నట్లు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆడ అయినా, మగ అయినా సమానమని, నేటి ఆడపిల్ల రేపటి సమాజానికి అమ్మ అని, లింగ వివక్ష, గర్భస్థ పిండలింగ నిర్ధారణ దుర్వినియోగ నివారణ చట్టం ప్రజలకు తెలపాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయించి, ఆడపిల్ల అని తేలితే భృణ హత్యలకు పాల్పడడం నేరమని, అలాంటి చర్యలకు కఠిన మైన శిక్షలు అమలులో ఉన్నట్లు ప్రజలకు వివరించాలని చెప్పారు. ఆడ, మగ ఇద్దరు సమానమని, ఆడబిడ్డను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్ధం అన్న నినాదాన్ని సమాజానికి విస్తృతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, సూపర్వైజర్లు నాగ శంకర్, సుశీలమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు పద్మ, పద్మావతి, ఆర్ డి టి వర కుమార్, హెడ్ కానిస్టేబుల్ ఈశ్వరయ్య, ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం, ఆశాలు, గర్భవతులు పాల్గొన్నారు.

# రాజరాజేశ్వరి దేవాలయంలో ధాత్రి హెూమం

### కార్తీక వనభోజనం, దేవి అమ్మవారు ప్రత్యేక పూజలు చేసిన ఆలయ పూజారి చంద్రశేఖర్ రెడ్డి





**రాయదుర్గం/ డి హిరేహాళ్, మేజర్ న్యూస్ :** రాయదుర్గం రూరల్ పరిధిలోని బొమ్మక్క పల్లి గ్రామంలో పవిత్రమైన శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో దేవి మాతకు ప్రత్యేక పూజలు, ధాత్రి హెూమం, కార్తీక వనభోజనం నిర్వహించినట్లు ఆలయ పూజారి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. చాలా గ్రామాల నుండి అమ్మవారు దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయం లో భక్తిశ్రద్ధలతో భక్తులు పూజలు నిర్వహించారు. రాయదుర్గం పట్టణంలోని స్వకుల సాలి సమాజం (చేనేత), శ్రీ పాండురంగ స్వామి యువజన సంఘం, శ్రీ రుక్మిణి మహిళా మండలి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్తీక దామోదర నారాయణస్వామి ధాత్రి హెూమం జరిగింది. ఉసిరి చెట్టుకు, రాజరాజేశ్వరి దేవికి పూజలు నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం కార్తీక వనభోజనం జరిగాయి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్వకుల సాలి సమాజ అధ్యక్షులు కాంబ్లే నగేష్ ప్రచురించిన 2024సంవత్సరపు క్యాలెండర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో స్వకుల సాలి సమాజానికి చెందిన ప్రతినిధులు, సమాజ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదోడి కల సాకారం అంటే ఇదేనేమో.!

మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహ న్ రెడ్డి పెద్ద మనసుతో ఆలోచన చేసి అర్హులైన ప్రతి పేదవాడికీ భూ హక్కు కల్పిస్తున్నారన్నారు. భూముల వివాదాల్లో నలిగిపోతున్న వారికి జగనన్న భూ సర్వే భూరక్ష క్రింద వివాదాలకు తావు లేకుండా భూ సర్వే చేపించారు. గతంలో భూ పంపిణీ ద్వారా ఇచ్చిన భూములను అమ్ముకునే పరిస్థితిలో లేని పేదవాడికి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న భూమిని అమ్ముకునే హక్కు కల్పించిన ఘనత జగనన్నకు దక్కుతుందన్నారు. గత పాలకుల నిర్వాకంతో పేదలు అన్ని రంగాల్లో వెనుకబడి తీవ్ర ఇబ్బందులు పడ్డారని వాపోయారు. జగనన్న నాలుగున్నరేళ్ల పాలనలో పార్టీలు, కులాలు, మతాలు చూడకుండా పేదలే అర్హతగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి తాము ఇది చేశామని ధైర్యంగా చెబుతున్నా మని, గత పాలకులు ఏమి చేసారో చెప్పే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. రానున్న కాలంలో సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే మరలా మన ప్రభుత్వానికి మద్దతు పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, రెవెన్యూశాఖ, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన సాదిక్



**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఎక్కడికైనా ఎవరికైనా రక్తదానం అవసరమైతే మేమున్నామని అభయ బ్లడ్ డోనర్స్ సంస్థ స్థాపించినప్పటి నుండి నేటి వరకు రక్తదానం చేయించడంలో జిల్లాలోని అగ్రస్థానంలో ఉన్నాము. అందులో భాగంగానే గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండల పరిధిలో గజరాం పల్లి, గ్రామానికి చెందిన సుజాత అనే మహిళ రక్తం తక్కువ, ఉన్నందున రక్తం కావాలని వైద్యులు తెలుపగా వెంటనే వారి కుటుంబ సభ్యులు అభయ బ్లడ్ డోనర్స్ సంప్రదించారు సమస్త వారు శాదిక్ రక్తదానం చేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. అనంతరం అభయ బ్లడ్ డోనర్స్ మాట్లాడుతూ జిల్లాలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడకైనా రక్తం అవసరం ఉందంటే మేము సహాయం అందించడానికి ముందున్నామన్నారు. ఎప్పటికైనా ఎవరికైనా రక్తదానం అన్నదానం చేస్తే భగవంతుడు, ఎప్పుడూ వారి కుటుంబాలను సంతోషంగా ఉంటాయని వారు తెలియజేశారు.

## 90ఎంఎల్ హైవార్డ్స్ విస్కీ స్వాధీనం... ఇద్దరు అరెస్టు



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** హెడ్ కానిస్టేబుళ్లు చంద్రమోహన్ నాయక్, కేశవరెడ్డి, విజయ్ చిలమత్తూరు మండలం మరవ కొత్తపల్లి క్రాస్ నందు వాహనాలు తనిఖీలు చేయుచుండగా కర్ణాటక వైపు నుండి గోరంట్ల మండలం బోయలపల్లి గ్రామానికి చెందిన సూర్యనారాయణ రెడ్డి మరియు నల్లపరెడ్డి బజాజ్ మోటార్ బైక్ పైన 90 ఎంఎల్ హైవార్డ్స్ విస్కీ ఒక కేసుతో పట్టుబడ్డారని, వీరిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు.

## నేడే తెహరికె ఫైజానే ఉమర్ ఫారుక్ వారి
# 14 వ వార్షిక సున్ని ఇజ్‌తెమా



**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** నేడు స్థానిక జూనియర్ కాలేజీ (గ్రౌండ్స్), న్యూ టౌన్ అనంతపురము నందు తెహారిక్ ఫైజానే ఉమర్ ఫారుక్ వారు నిర్వహించు 14 వ వార్షిక సున్ని ఇజ్ తెమా మధ్యాహ్నం 2 రెండు గంటల నుంచి ప్రారంభమగును. ఈ ఇజ్ తెమా లో ప్రసంగించడానికి భూసావల్ నుండి సయ్యద్ అబ్దుల్ హబీబ్ సాహెబ్, కర్ణాటక నుంచి నాసిర్ రజాఖాన్‌లి ముఖ్య అతిధులుగా విచ్చేయుచున్నారు. మరియు ఈ సంవత్సరం ప్రత్యకంగా ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి మరియు సాహాబాల పవిత్ర కేశాలు మరియు వారు ధరించిన దుస్తులు ప్రజల సంద్శనార్థం ఉంచుతున్నారనిలి మరియు ఇజ్ తెమా కి వచ్చు వారి కొరకు వజూ ఖానా, టాయిలెట్స్, మహిళల కొరకు పరద సౌకర్యము మరియు మధ్యాహ్నం, రాత్రి భోజన సదుపాయం ఏర్పాటు చేసిన కనుక ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క ముస్లిం సోదర సోదరీమణులు పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం చేయవల సిందిగా తెహారీక్ అధ్యక్షులు లిహాజరత్ హసన్ రజాఖాద్రీలి వారు కోరారు. ఈ కార్యాక్రమములో మస్జీద్ ముతవల్లి ఫరీదుద్దీన్, సెక్రటరి పర్వీష్, ట్రెజరర్ షబ్బీర్ అహమ్మద్, హబీబ్, డాక్టర్. షఫీ,ఆరీఫ్, అబ్దుల్ సమీ, చాంద్ బాషా, మహబూబ్ భాష, హుస్సేన్ మరియు కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## రైతులకు నిరంతరాయంగా విద్యుత్..
# మా ప్రభుత్వ ఘనతే!!

మొదటి పేజీ తరువాయి

చేశామన్నారు. గత ప్రభుత్వాలు కేవలం మాటలకే పరిమితమయ్యాయని తమ ప్రభుత్వం పూర్తిగా చెప్పిన ప్రతి హామీని నెరవేర్చడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తుందని అది చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీ నాయకులు ఇష్టానుసా రంగా తమపై నిందలు మోపుతున్నారని ధ్వజమెత్తారు. రానున్న ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. తమది ప్రజా ప్రభుత్వమని ప్రజలకు నిత్యం సంక్షేమ పథకాలను అందించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. గతంలో ఇక్కడ ఉన్న రైతులు ప్రజలు విద్యుత్ లో వోల్టేజ్ అంతరాయాల సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడే వారిని వాటిని తీర్చేందుకు నేడు ప్రత్యేకంగా సబ్‌స్టేషన్ను ఏర్పాటు చేయడం గర్వకారణమని తెలిపారు. రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి గత కొన్ని సంవత్సరాల నుండి నాలుగు గ్రామాలకు విద్యుత్ అందకపోవడంతో చెల్లించిన ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి గ్రామాల లో ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి 3కోట్ల రూపాయలు మంజూరు చేయగా త్వర త్వరగా పనులు ముగించి శనివారం గుమ్మగట్ట మండల పరిధిలోని 75 వీరాపురం గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషనువిద్యుత్ అధికారులు,పార్టీ నాయకులు, ప్రజలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతులకు, ప్రజలకు, మహిళలకు, గ్రామస్థాయిలో ఉండే ప్రజలకు కూడా సేవలందించడంలో ముందున్నారని, మండలంలో పర్యటించేటప్పుడు పలు గ్రామాలలో విద్యుత్ సమస్యలు నా దృష్టికి తీసుకురాగా , గత సంవత్సరంలో ప్రభుత్వం నుండి 3కోట్ల రూపాయలను మంజూరు చేయించడం జరిగిందన్నారు. అధికారులు ప్రత్యేక శ్రద్ధతో ఒక మాసంలోనే వీరాపురం గ్రామంలో సబ్‌స్టేషన్ ఏర్పడడం ప్రజలకు ఇచ్చిన మాట, నెరవేర్చాలని అన్నారు. గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్న అధికారులు లేదా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు కాపు రామచంద్రారెడ్డికి జే వెంకటంపల్లి, వీరాపురం, పులకుంట బి టి పి లేవు లో ఉన్న ప్రజలు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ భోజరాజు నాయక్, సర్పంచ్ ఉమేష్ రెడ్డి, వీరాపురం సర్పంచ్ మల్లికార్జున, మాధవరెడ్డి క్లాస్ వన్ కాంట్రాక్టర్, రెడ్డి తోట కాంతారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ప్రజలు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పెద్దవడుగూరు మండలంలో జెసి పర్యటన



**తాడిపత్రి, మేజర్ న్యూస్ :** పెద్దవడుగూరు మండలంలోని చిట్టూరు మరియు చిత్రచేడు గ్రామాలలో జేసీ ప్రభాకర్ రెడ్డి శనివారం పర్యటించారు. కార్యకర్తలని కలిసి వారి యోగక్షేమా లను అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా కృషి చేయాలని ఆయన కార్యకర్తలకు అభిమానులకు సూచించారు. వైఎస్ఆర్సిపి పాలనలో న్యాయంగా పనిచేసే ప్రభుత్వ అధికారులకు, పోలీసులకు స్థానం లేదని కేవలం రాజారెడ్డి రాజ్యాంగం మాత్రమే అమలు అవుతుందని ఆవేదన చెందారు. త్వరలోనే ప్రజలు ఈ నిరంకుశ ప్రభుత్వానికి చరమగీతం పాడి ప్రజా పరిపాలన సాగించే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఎన్నుకోనున్నారని ఆయన పేర్కొన్నారు.

## వసతి గృహాల్లో విద్యార్థులు
# పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధనే లక్ష్యం
### సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ మధుసూదన్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో విద్యార్థిని విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా వసతి గృహం నిర్వహణ అధికారులు కృషి చేయాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ మధుసూదన్ తెలిపారు. శనివారం పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహం2లో ఉరవకొండ ఏఎస్డబ్ల్యూ డివిజన్ పరిధిలోని వసతి గృహాల్లోని విద్యార్థిని విద్యార్థులకు పదో తరగతి పరీక్షలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇప్పటి నుంచే విద్యార్థులకు పరీక్ష పై తర్ఫీదు ఇవ్వాలని తెలిపారు. ప్రతిరోజు పరీక్షలు నిర్వహిస్తూ, పరీక్షలకు సన్నద్ధం చేయాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. డివిజన్ పరిధిలోని ఆరు వసతి గృహాల్లో విద్యార్థిని విద్యార్థులకు అభ్యసన స్థాయి మెరుగుపరుచుకునేందుకు సబ్జెక్టు ఉపాధ్యాయులు. సలహాలు సూచనలు ఇచ్చారు. గణితం సబ్జెక్టు పై దావూద్, తెలుగు ఉపాధ్యాయులు గంగాధర్, ఇంగ్లీష్ సబ్జెక్టు బోధకులు నాగరాజు పిల్లలకు పరీక్ష సన్నద్ధత పట్ల ప్రత్యేక శిక్షణ కల్పించారు. క్లిష్టమైన పాఠ్యాంశాల పై ఏకాగ్రత తో మేధస్సుకు పదును పెట్టి సబ్జెక్టు పై పట్టు సాధించాలన్నారు. పరీక్షలంటే ఎలాంటి భయాందోళన అవసరం లేదని, ఉపాధ్యాయులు బోధించిన పాఠాలపై దృష్టి సారించి, తిరిగి వాటిని మననం చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సహాయ సాంఘిక సంక్షేమ అధికారి బి. రామ్మోహన్, వసతి గృహం నిర్వాహకులు బి. ఓబులయ్య, జి జగన్నాథ్, సి ధనుం జయ, ఏం రామలక్ష్మి, సుగుణ వసతి గృహం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రకాష్ రెడ్డి.. దొంగ ఓట్ల మీద
# ఆపు ఈ నాటకాలు

### మేము చెబుతున్నది దొంగ ఓట్లు తొలగించమనే

నీ స్వగ్రామం నుంచి మొదలు పెడదామని చెప్పాను

డబుల్ ఓట్లపై విచారణ చేసి ఒకరికి ఒక్క ఓటు మాత్రమే ఉంచాలి

ఆధార్ కార్డు మార్ఫింగ్ ద్వారా నువ్వు చేస్తున్నవన్నీ బయటపెడతాం

భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** దొంగ ఓట్ల విషయంలో ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చేస్తున్న నాటకాలు ఆపాలని మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలుగుదేశం పార్టీ వారివి డబల్ ఓట్లు ఉన్నాయంటూ ఆయన చేస్తున్న ఆరోపణల మీద తీవ్రంగా స్పందించారు. తాను గతంలోనే చెప్పానని డబుల్, దొంగ ఓట్ల మీద విచారణ మీ గ్రామం నుంచి మీ ఇంటి నుంచే ప్రారంభిద్దామని సవాల్ విసిరానని గుర్తు చేశారు వాటిపై స్పందించకుండా రోజుకో కొత్తరకం నాటకం ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా కనగానపల్లిలో ఆమె 3వ రోజు పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ ముందుకు సాగారు. టిడిపి అధినేత చంద్రబాబు అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకొని సూపర్ సిక్స్ పథకాలు తీసుకొచ్చారని ఇప్పటికే వీటిపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తామని ఆమె స్పష్టం చేశారు. మరోవైపు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి తో పాటు వారి అనుకూల పత్రికలో వచ్చిన వాటి మీద ఆమె తీవ్రంగా స్పందించారు. ప్రకాష్ రెడ్డి చదువుకున్న వ్యక్తిగా చెప్పుకుంటూ ఉంటారని కానీ దొంగ ఓట్లు విషయంలో ఆయన మాట్లాడుతున్న మాటలు చూస్తే నటిస్తున్నారా లేక అర్థం కాక మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన వారివైనా లేక వైసీపీకి చెందిన వారి వైన చాలా చోట్ల రెండు ఓట్లు ఉంటాయని వీటి విషయంలో ఓటర్ అభిప్రాయం తెలుసుకున్న తర్వాత ఒకచోట మాత్రమే ఉంచాలన్నది మా డిమాండ్ అని స్పష్టం చేశారు. అలా కాకుండా వైసిపి నాయకులు బిఎల్వోల ద్వారా టిడిపి సానుభూతిపరుల ఓట్లు ఇష్టానుసారంగా తొలగిస్తున్నా రని ఇది ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్న పని అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటర్ పర్మిషన్ లేకుండా రెండు చోట్ల ఓట్లు ఎలా తొలగిస్తారని ఆమె నిలదీశారు. మీ స్వగ్రామం తోపుదుర్తి గ్రామంలో 380 ఓట్లు వేరే ప్రాంతం వారి ఉన్నాయని అవి ఎక్కడి నుంచి వచ్చాయని ఆమె నిలదీశారు. అలాగే మీ ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యుల మీద రెండేసి ఓట్లు ఉన్నాయని వాటి మీద స్పందించకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతు న్నారని ఫైర్ అయ్యారు. దొంగ ఓట్లు ఉంటే ఏ పార్టీ వారివైనా తొలగించాల్సిందేనని ఆమె స్పష్టం చేశారు. మీకు సంబంధించిన కొంతమంది యువకుల ద్వారా ఆధార్ కార్డులు మార్ఫింగ్ చేసి 18 ఏళ్లు నిండకుండానే మీకు అనుకూలంగా ఉన్న వారి ఓట్లను ఎలా చేరుస్తున్నారో మాకు సమాచారం ఉందన్నారు. ఈ వివరాలన్నింటినీ త్వరలోనే బయటపెడతానని పరిటాల సునీత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆధార్ కార్డు మార్ఫింగ్ అన్నది ఎంత పెద్ద నేరమో ఒకసారి ఆలోచించుకోవాలన్నారు. నిజాయితీ ఉంటే ఇప్పటికైనా నకిలీ ఓట్ల మీద విచారణకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు.

## మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైసీపీ ప్రభుత్వం వైఫల్యం

**– జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో–ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిం చడంలో వైసిపి ప్రభుత్వం వైఫల్యం చెందిందని జనసేన రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెం డ్యాల శ్రీలత విమర్శించారు. శని వారం ఆమె అనంతపురం సర్వజన ప్రభుత్వ వైద్యశాలలో పలు వార్డులకు వెళ్లి అక్కడ రోగులకు బ్రెడ్ అందిచి వారికి అక్కడ వైద్యసేవలు ఎలా అందిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. శ్రీలత మాట్లాడుతూ ఇక్కడ పరిస్థితులు చూస్తే చాలా బాధాకరంగా ఉందని వైకాపా ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన వైద్యం అందిస్తున్నామని చెబుతు న్నారు కానీ వైకాపా ప్రభుత్వం చెప్పే మాటలు పేరు గొప్ప ఊరు దిబ్బ అనే విధంగా ఇక్కడ పరిస్థితులు ఉన్నాయని పత్రికా ప్రకటనలకే వీరి మాటలు పరిమితమ య్యాయన్నారు. వైద్యశాలలో ఏ వార్డుకు వెళ్లిన ఎక్కడ చూసినా పారిశుద్ధ్య లోపం ఉంది రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడం లేదన్నారు. మన రాష్ట్రంలో వైద్య సదుపాయాలు అంత మెరుగ్గా ఉంటే మీ మంత్రులు ఎమ్మెల్యే ఇతర రాష్ట్రాలకు వెళ్లి వైద్యం ఎందుకు చేయించుకుంటున్నారో అని ఎద్దేవా చేశారు.. జగన్ రెడ్డి కి రోజులు దగ్గర పడ్డాయని ఉన్న ఈ మూడు నెలలైనా ప్రజలకు మెరుగైన వైద్యం అందించా లన్నారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అశోక్ నగర్ బ్రిడ్జిని పరిశీలించిన ఎమ్మెల్యే అనంత



**అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ :** నగరంలోని అశోక్‌నగర్‌లో నూతనంగా నిర్మిం చిన బ్రిడ్జిని అనంత పురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి శనివారం పరిశీలించారు. అశోక్ నగర్ మొదటి క్రాస్‌కు వెళ్లేందుకు దారి సరిగా లేకపోవడంతో అధికారులతో మాట్లాడారు. ఇక్కడ వాహన రాకపోకలు సాగేలా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్, అధికారులకు సూచించారు. అందుకు అనుగుణంగా అలైన్‌మెంట్ చేయాలన్నారు. అదేవిధంగా బ్రిడ్జి పక్కన డ్రెయినేజీని పరిశీలించి మురుగునీరు సాఫీగా ముందుకు సాగేలా చూడాలన్నారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ సైఫుల్లా బేగ్, పబ్లిక్ హెల్త్ ఈఈ సతీష్, నగర పాలక సంస్థ ఈఈ సూర్యనారాయణ, డీఈ సుభాష్, వైసీపీ నేతలు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, రవి, జావీద్ తదితరులు ఉన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఇలా అయితే ఎలా..? మాజీ జెడ్పిటిసి

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో కొన్ని ఓట్లు తొలగించారని, అంతేకాకుండా చనిపోని వారిని కూడా చనిపోయినట్లు తప్పులతడకగా ఓటర్ల జాబితా తయారవుతుందని మాజీ జెడ్పిటిసి సభ్యుడు కట్టప్ప గారి రామలింగారెడ్డి రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మండల కేంద్రంలోని డిప్యూటీ తహసిల్దార్ నారాయణస్వామితో టిడిపి నాయకులు బృందం ఓటర్ల జాబితాలో ఉన్న అభ్యంతరా లను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపైన స్పందించిన డిప్యూటీ తహసిల్దార్ నారాయణ స్వామి ఏవైనా అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా వినతి పత్రం సమర్పించాలన్నారు. అనంతరం రామలింగారెడ్డి మాట్లాడుతూ రామలింగారెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యం లో 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు మన అందరి బాధ్యతని, దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజాస్వామ్యంలో ప్రజా హక్కులను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వ అధికారులదని, అధికారులు ఓటర్ల జాబితాను నిష్పక్షపాతంగా ఓటర్ల చేర్పులు మార్పు లు చేర్పులకు అధికారులు సహకరిం చాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ మండల కన్వీనర్ అశోక్ కుమార్, మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, నారాయణ స్వామి,కేశన్న, విజయ్ పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి ఎన్నికలకు సంసిద్ధులు కావాలి : ఆల్ మేవా



అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్( ఆల్ మేవా) రాష్ట్రస్థాయి నూతన కార్యవర్గం ఏర్పాటుకు సంబంధించి ఈ నెల 25న కర్నూల్‌లో జరగనున్నందున ఉమ్మడి జిల్లాలో పనిచేస్తున్న ముస్లిం మైనార్టీ క్రిస్టియన్ ఉద్యోగులు సంసిద్ధులై హాజరుకా వాలని జిల్లా ఆల్ మేవా అధ్యక్షులు వై.షేక్ షా వలి కోరారు. శనివారం ఉదయం అనం తపురం కలెక్టరేట్ ఎదురుగా ఉన్న జిల్లా ట్రెజరీ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఆల్ మేవా జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. తొలుత నంద్యాలలో ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వ ఆధ్వర్యంలో రూ. 12 కోట్ల వ్యయంతో 6 నూతన ఉర్దూ జూనియర్ కళాశాల , మైనార్టీ వసతి గృహం, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్, సద్భావన బిల్డింగు, ప్రీ మెట్రిక్ మరియు పోస్ట్ మెట్రిక్ విద్యార్థుల నూతన భవనాల నిర్మాణానికి కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి ఆల్ మేవా సంఘం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ముస్లిం మైనారిటీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా మైనార్టీల సంక్షేమం కోసం నిర్దేశించిన ప్రధానమంత్రి 15 సూత్రాల మైనార్టీ పథకాన్ని జిల్లాలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్య, ఉద్యోగ , ఉపాధి రంగాలలో 15 శాతం రిజర్వేషన్లు మైనార్టీ లకు అమలు చేయాలని, రాష్ట్రంలో దురాక్ర మణలకు లోనైనా వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో మైనార్టీల దామాషా ప్రకారం వాటా మేరకు కేటాయిం పులు జరగాలన్నారు. మైనార్టీ విద్యావంతులకు పోటీ పరీక్షల కై తర్ఫీదు ఇచ్చే విధంగా ప్రతి జిల్లాలో మైనారిటీ స్టడీ సెంటర్ ను ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో వివిధ హోదాలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే మంజూరు చేయాలని, కర్నూల్‌లోని అబ్దుల్ హక్ విశ్వవిద్యాల యంలోని మైనార్టీ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న జీతాలు మంజూరు చేయాలని ఇతర అంశాలపై ప్రభుత్వానికి కోరుతూ కూడిన అజెం డాను ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈనెల 25న కర్నూల్‌లో జరిగే రాష్ట్రస్థాయి నూతన కార్యవర్గం ఏర్పాటుకు మైనార్టీ ఉద్యోగులు హాజరై ఎన్నిక ప్రక్రియను విజయంతం చేయాలని తెలిపారు. ఈ సమా వేశంలో రాష్ట్ర సహాధ్యక్షులు ఫక్రుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఫరూక్ అహ్మద్ , కోశాధికారి దౌలా, ఉపాధ్యక్షులు జిలాన్, అష్రఫ్ అలీ, ఏఎం భాష, అన్వర్ అబ్దుల్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా సింగం సదాశివరెడ్డి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరానికి చెం దిన సింగం సదాశివరెడ్డికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నియమిస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ ప్రకటించింది. సదాశివ రెడ్డి గత మూడు సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీలో కీలకంగా ఉంటూ సింగనమల అసెంబ్లీలో పార్టీ బలోపేతా నికి తన కృషిని గుర్తించి బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా అవకాశం కల్పిం చింది. సదా శివరెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో ఒక కార్య కర్తగా పనిచేయడమే నాకు అదృష్టం గా భావిస్తున్నా అలాంటి పార్టీలో ఈరోజు నాకు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్గా అవకాశాన్ని కల్పించిన భారతీయ జనతా పార్టీకి కృతజ్ఞ తలుగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తనకు అవకాశం కల్పించి నందుకు రాష్ట్ర అధ్యక్షులు దగ్గుపాటి పురం దేశ్వరి కి, జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులుకి ధన్యవాదాలు తెలిపారు.

### ఫుట్‌బాల్ పోటీల్లో

## బత్తలపల్లి జట్టు విజయం




**బత్తలపల్లి మేజర్ న్యూస్:** ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా గత కొద్దిరోజులుగా ఆర్డిటి ఆధ్వర్యంలో నిర్వహించిన ఫుట్బాల్ పోటీలు నందు బత్తలపల్లికి చెందిన ఆర్డిటి జట్టు విజయం సాధించింది. ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా ఉన్న 28 మండలాల నుండి సభ్యులు పోటీ పడగా చివరగా బత్తలపల్లి ఆర్డిటి జట్టు విజయం సాధించినట్లు బత్తలపల్లి ఆర్డిటి కోచ్ దుర్గాప్రసాద్ తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులను పలువురు ప్రశంసించారు.

### నేడు గోపేపల్లిలో

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండలంలోని గోపే పల్లి సచివాలయం పరి ధిలో గోపేపల్లి తండా, రాగానే పల్లి, తండా లలో నేడు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్ఆర్సిపి నాయ కులు తెలిపారు. గఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పుట్టపర్తి ఎమ్మెల్యే దిద్దుకుంట శ్రీధర్ రెడ్డి పాల్గొం టారని తెలిపారు. మండ లంలోని ప్రజాప్రతిని ధులు, ఎంపీటీసీలు, సర్పం చులు, అధికా రులు, సచివాలయ ఉద్యో గులు, వాలంటీర్లు వైఎస్ఆర్సిపి నాయ కులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## చిప్ డిజైన్‌పై అవగాహన పెంచుకోవాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం, ఏఐసిటిఈ ట్రైనింగ్ అండ్ లర్నింగ్, అకాడమీ సెల్ ఆధ్వర్యంలో చీప్ డిజైనింగ్ అంశంపై ఆరు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమానికి రిజిస్టర్ శశిధర్ శనివారం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆచార్య సత్యనారాయణ అధ్యక్షత వహించగా చీప్ డిజైన్ పై కాలేజీల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యార్థులు కూడా చీప్ డిజైన్ పై అవగాహన పెంచుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు చంద్రమోహన, ప్రోగ్రాం కోఆర్డినేటర్ మమత, అర్జున్ హరినాథ్ పాల్గొన్నారు.

## 17న టిటిసి థియరీ పరీక్ష

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :

టిటిసి థియరీ పరీక్షను ఈ నల 17న జిల్లా కేంద్రంలోని పొట్టి శ్రీరాములు పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా పరీక్షల విభాగం ఏసీ గోవింద నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి వి నాగరాజు శనివారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 11.00 నుండి మధ్యాహ్నం 01.00 వరకు, మధ్యాహ్నం (02.00 నుండి 03.00 వరకు) (03.30 నుండి 4.30 వరకూ పరీక్షలు మూడు సెషన్స్ లో నిర్వహించబడు తాయ న్నారు. విద్యార్థులకు తెలియజేయడం ఏమనగా వెబ్ సైట్ డబ్ల్యూ డబ్ల్యూ. బి ఎస్ ఈ. ఏపీ. జి ఓ వి. ఇన్ లవ్ హాల్ టికెట్ లను పై తెలుపబడిన వెబ్ సైట్ నుండి డౌన్లోడ్ చేసుకొనవచ్చునని పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని వారు తెలిపారు.

## ధర్మవరం నుంచే

# టీడీపీ విజయపరంపర మొదలవుతుంది

**-చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలన్న కసి ప్రజల్లో ఉంది**
**-వైసీపీ పాలనతో అన్ని వర్గాలు విసిగిపోయాయి**
**-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్**



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ విజయ పరంపర ధర్మవరం నుంచి మొదలవుతుందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. బత్తలపల్లి మండలం గంటాపురం గ్రామంలో బాబు ష్యూరిటీ -భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి వచ్చిన శ్రీరామ్ కు పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్తూ వారి సమస్యలు తెలుసుకున్నారు. అలాగే టీడీపీ మినీ మ్యానిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో ప్రజలంతా విసిగిపోయారన్నారు. ఎక్కడ చూసినా ప్రభుత్వ విధానాలను తప్పుబడుతున్నారన్నారు. రైతులు, మహిళలు, నిరుద్యోగులు ఇలా అంతా ఈ ప్రభుత్వ బాధితులుగా మారారన్నారు. ఎక్కడ చూసినా చంద్రబాబు మళ్లీ ఎప్పుడు ముఖ్యమంత్రి అవుతారా అని ఎదురు చూస్తున్నారన్నారు. గతంలో ఇక్కడ కొందరు నేతలు చేసిన తప్పులు రిపీట్ కానివ్వమన్నారు. కార్యకర్తలకు, నాయకులకు కచ్చితంగా అండగా ఉంటామన్నారు. కష్టకాలంలో గంటాపురం గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పార్టీ వెంటే ఉన్నారని.. ఇది తాను ఎప్పటికీ మర్చిపోనన్నారు. వైసీపీ, ఇతర పార్టీల నాయకుల వలన మీకు కల్గిన ఇబ్బందులను తాను మర్చిపోలేదని.. కచ్చితంగా ప్రతి ఒకదానికి సమాధానం ఉంటుందని శ్రీరామ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గంటాపురం జగ్గు, తాళ్లూరి సతీష్, నెట్టిం అశోక్, ముల్లగురి సతీష్, జాస్తి మహేష్, సంఘాల సూరి, చల్ల శీన, జాంపుల రవి, కలసాని నాగభూషణ, సురేష్, పద్మాకర, పల్లపోతుల బాబు తదితరులు పాల్గొన్నారు.

## భారీగా ఏర్పాటైన ఫ్లెక్సీలు



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని ధర్మవరం ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ శనివారం గంటా పురం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని టిడిపి నాయకులు జాంపుల వెంకట నాయుడు, గంటాపురం జగ్గు ఆధ్వ ర్యంలో భారీగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. పరిటాల శ్రీరామ్‌కు గంటాపురం గ్రామం చేరుకోగానే స్థానిక ప్రజలు, తెదేపా నాయకులు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. పరిటాల శ్రీరామ్ ప్రతి ఇంటింటికి తిరిగి భవిష్యత్తులో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రజలకు కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఎర్రగంగుల హరికుమార్, తాళ్లూరి సతీష్, చల్లా శ్రీనివాస్, పాల్గొన్నారు

## భక్తకనకదాసు జయంతి

**-కార్యక్రమంలో పాల్గొన్న సవితమ్మ**



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండలం బీదానపల్లి గ్రామంలో కురు బల ఆరాధ్యదైవం శ్రీభక్త కనకదాసు జయంతి సందర్భంగా అనంతరం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ మాజీ చైర్ పర్సన్ సవితమ్మ గ్రామంలో కులస్తులతో కలసి కనకదాసు చిత్ర పటానికి జ్యోతుల మోస్తూ, అనంతరం చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న కురుబ కులస్తులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం..

**-వికలాంగ విద్యార్థులకు చెక్కును**
**పంపిణీ చేసిన టింబక్టు కలెక్టివ్ వ్యవస్థాపకులు మేరీ ...**



**రామగిరి మేజర్ న్యూస్:** టింబక్టు కలెక్టివ్ సహకారంతో ప్రతిభా వికలాంగుల సొసైటీ ఆధ్వర్యంలో శనివారం రామగిరి మండల కేంద్రంలోని మహిళా శక్తి సొసైటీ కార్యాలయంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం నిర్వహించగా రుద్దం, సికేపల్లి రామగిరి మండలాల నుంచి 500 మంది వికలాంగులు సభ్యులు మరియు టింబక్టు వ్యవస్థాపకులు మేరీ ,సీకే గంగూలీ మరియు టింబక్టు మేనేజర్ ఎంటర్ప్రైజెస్ ఎం రమేష్ కుమార్, ధరణి సొసైటీ మేనేజర్ సీఈవో మహేష్, స్వశక్తి మేనేజర్ సుకన్య మరియు స్వసక్తి సీఈవో రమీజా, ప్రతిభా సొసైటీ డైరెక్టర్ ప్రతిభా అధ్యక్షుడు కే నాగరాజు ప్రతిభ సీఈవో బి నరసింహులు మిగతా కోఆర్డినేటర్స్ కుమారి జయ శ్రీ మొదలైన మొదలైన వారు ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అర్హులైన వికలాంగులకు పరికరాలను పై చదువు చదివి విద్యార్థులకు 8 మందికి 31,350 రూపాయల చెక్కును వ్యవస్థాపకులు మేరీ చే అందించబడింది. అలాగే అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా వికలాంగులకు ఆటలు పోటీలు నిర్వహించి గెలిచిన వారికి పాల్గొన్న వారికి బహుమతులను అందించడం జరిగింది, ఈ సందర్భంగా వ్యవస్థాపకులు మేరీ మాట్లాడుతూ వికలాంగులు రాబోయే రోజుల్లో చట్టసభల్లో అవకాశం కల్పించే విధంగా ప్రభుత్వం అధికారులతో మాట్లాడాలని 2016లో వికలాంగుల చట్టం ప్రస్తుతం అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. అలాగే కార్యాలయం నుండి ఒక కిలోమీటర్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టింబక్టు కలెక్టివ్ రామగిరి ,సికె పల్లి , రుద్దం సిబ్బంది పాల్గొన్నారు.

## యోగ బాల బాలికలకు ఆర్థిక సహాయం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా యోగా అసోసియేషన్ కమిటీ వారు స్టేట్ యోగ కాంపిటీషన్ పార్టిసిపేట్ చేసే 19 మంది బాల బాలికలకు ఫలహారము చార్జీలకు వారు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందని అధ్యక్షుడు గాజుల సోమేశ్వర్ రెడ్డి, ధర్మవరం యోగా అసోసియేషన్ ఉపాధ్యక్షులు కరెంటు ఆది, తిరుమలేష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సత్యసాయి జిల్లా నుంచి 19 మంది గుంటూరులో జరిగే ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో స్టేట్ యోగా కాంపిటీషన్లో పాల్గొనడం జరుగుతోందని తెలిపారు. యోగ యొక్క ప్రాముఖ్యతను గుర్తించి ఆ బాల బాలికలకు అవసరమయ్యే రవాణా ఖర్చు,భోజనం తదితరములను ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుబ్బారాయుడు, సహకార దర్శి ఈశ్వరయ్య, ఆర్గనైజర్ నరసింహులు, యోగ మాస్టర్లు మల్లేశు, ప్రభావతి పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఎన్నికల ఎర మోసం కాదా?

**-ఎన్నికల ముందు నోటిఫికేషన్లు పేరుతో జగన్ రెడ్డి డ్రామాలు**
**-టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణం కేంద్రంలో కార్యాలయంలో సవితమ్మ మాట్లాడుతూ నాటి ఎన్నికల్లో ప్రతి ఎటా జనవరిలో లక్ష ఉద్యోగాలన్న జగన్ వచ్చే ఎన్నికల ముందు మరో కొత్త జగన్నాటకం ఆడుతున్నారని, ఉన్నపళంగా ఎన్నికల గిమ్మిక్కులు చేస్తున్న ఈ జగన్ కళ్ళకు నిరుద్యోగుల కష్టాలు ఇన్నాళు కనబడలేదా అని ప్రశ్నించారు. పరీక్షల సన్నద్ధానికి కావాల్సిన సమయం కూడా లేకుండా, ఫిబ్రరిలో పరీక్షలు నిర్వహించడం వెనుక జగన్ ఎన్నికల ఫీట్ తప్ప నిరుద్యోగులు పట్ల ఏమాత్రం కనికరం లేదన్నారు. ప్రతి ఏటా మెగా డిఎస్సీ ఇస్తానని ఒక నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని వైసీపీ ప్రభుత్వం పై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు డివి ఆంజనేయులు, గుట్టురు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు ఆంజనేయులు, మాజీ ఎంపీపీ నరసింహులు, మాజీ మాజీ ఎంపీటీసీ రమణమ్మ, చెన్నకేశవులు, శ్రీనాథ్ చౌదరి క్రిష్టప్ప, తిరుపాల్ నాయుడు, కొనాపురం సుబ్బు, మాజీ వైస్ సర్పంచ్ సుబ్రహ్మణ్యం, బాబుల్ రెడ్డి, పురుషోత్తం నాయుడు, బాబు, మల్లికార్జున, వెంకటేష్, ముత్యాలు రాము, మంజు, ప్రశాంత్, భార్గవ, భాస్కర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సోమందేపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా గంగాధర్



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని రంగయ్యపల్లి గ్రామానికి చెందిన ఏ గంగాధర్ ను సోమందేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గా రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. శనివారం సేవమందిర్ కెటి శ్రీధర్ ఎపిసిసి మెంబర్ ఆంధ్రప్రదేశ్ పిసిసి వైస్ ప్రెసిడెంట్ ఇంట్లో శంకరన్న ఎపి ఎస్సీ స్టేట్ ప్రెసిడెంట్ పెనుకొండ అసెంబ్లీ ఇంచార్జి అధ్యక్షుతన మండల అధ్యక్షులుగా ఏ గంగాధర్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అని తెలియజేశారు. ఎన్నికైన కన్వీనర్ గంగాధర మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో బాధ్యతలను అప్పజెప్పినందుకు ు కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నుండి బలోపేతం చేయడానికి తమ వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

## సోనియా గాంధీ దేశానికి చేసిన సేవలు అనన్యమైనవి

**- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రంగన్న, అశ్వత్థ నారాయణ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ దేశానికి విశిష్టమైన సేవలు చేసి దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రంగన్న అశ్వత్థ నారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. సోనియా చేసిన కృషి ఫలితమే నేడు కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం పట్ల కూడా వారు హర్షము వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెనుకొండ కోర్టులో మెగా లోక్ అదాలత్



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ కోర్టు ప్రాంగణము నందు శనివారం మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. లోక్ అదాలత్ చైర్మన్ కం సీనియర్ సివిల్ జడ్జి శంకర్రావు మరియు జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పసపల సయ్యద్ అధ్యక్షతన మెగా లోక్ ఆదాలత్ నిర్వహించారు. సభలో సీనియర్ సివిల్ జడ్జి శంకర్ రావు మాట్లాడుతూ లోక్ అదాలత్ కోర్టు లో కేసులు పరిష్కారం చేసుకుంటే సత్వర న్యాయం జరిగి కక్షి దారులకు సమయం, డబ్బు కూడా వృదా అవక పోవడమే కాకుండా, కోర్టు పీజులు కూడా వాపసు పొంది, జీవితం ఆనందమయం అవుతుందని, రాజీమార్గమే రాజమార్గమని తెలియజేశారు. అదే విధంగా ఇరు పార్టీలు కలిసి కేసులు పరిష్కరించుకున్న ఎడల ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమాజంలో మంచి గౌరవప్రదంగా మెలగ వచ్చుని, ఇలాంటి మెగా లోక్ అదాలత్ కార్యక్రమాలు నిర్వహించడం శుభ పరిణామం అని తెలిపారు. ఈ మెగా లోక్ అదాలత్ లో క్రిమినల్, సివిల్, ప్రి లిటిగేషన్ కేసులు పరిష్కారమయ్యాయి. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, ఏ జీ పీ భాస్కర్ రెడ్డి, సీనియర్ న్యాయవాది శివశర్మ, మోహన్ నాయక్, నాగి రెడ్డి, తదితర న్యాయవాదులు, కక్ష దారులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాన సత్రంకు విరాళం..



లేపాక్షి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన లేపాక్షి శ్రీ దుర్గా వీరభద్రేశ్వర స్వామి ఆలయం సమీపంలో నిర్వహిస్తున్న అన్నదాన సత్రం నిర్వహణ కోసం ముదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎం.హెచ్.రామాంజి రూ.5000 విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విరాళం అందజేసిన దాతను అన్నదాన సత్రం కమిటీ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## 14,15 తేదీలలో ఆశ వర్కర్లు వంటావార్పుతో నిరసన

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : ఏపీ ఆశా వర్కర్ల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆశల న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం ఈనెల 14,15 తేదీలలో జిల్లా కలెక్టర్



కార్యాలయం ముందు 36 గంటల వంటావార్పుతో నిరసన తెలుపుతున్నట్లు సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షుడు సాంబశివ, ఆశల యూనియన్ ప్రధాన కార్యదర్శి సౌభాగ్య పేర్కొన్నారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో డాక్టర్ కృష్ణయ్యకు ధర్నాపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆశా వర్కర్ల కనీస వేతనం చెల్లించాలని, పని భారాన్ని తగ్గించాలని, 10 లక్షలు గ్రూప్ బీమా సౌకర్యం కల్పించాలని, పదవీ విరమణ సమయంలో ఐదు లక్షల ఇవ్వాలని, 62 సంవత్సరాల రిటైర్మెంట్ జీవోను వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలాలు అలాగే ఇల్లు నిర్మించాలని, కోవిడ్ సమయంలో మరణించిన ఆశల కుటుంబాలకు 10 లక్షలు ప్రకటించాలని, మృతి చెందిన కుటుంబంలో అర్హులైన వారికి ఆశలుగా ఉద్యోగం కల్పించాలని, అధికారుల ఒత్తిళ్లు తమపై మానుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షురాలు మంజుల, సహాయ కార్యదర్శి కళావతి, చెన్న కృష్ణమ్మ, గాయత్రి, సిఐటియు కార్యాలయ సెక్రటరీ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంత ఇంటి కల నెరవేర్చడమే ఎమ్మెల్యే లక్ష్యం..

అమడగూరు, మేజర్ న్యూస్ : ప్రతి పేదవానికి సొంతిం టి కల నెరవే ర్చడమే ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి లక్ష్యమని, మం డల వైఎస్ఆర్సిపి పరిశీల కులు (ప్రముఖ కంటి వైద్య నిపుణులు) డాక్టర్ బొగ్గు సురేష్ పేర్కొన్నారు. సందర్భంగా డాక్టర్ బొగ్గు సురేష్ మాట్లాడుతూ నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చాలని దృఢ సంకల్పంతో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పుట్టపర్తి నియోజక వర్గం లోని ఆరు మండలాలకు దాదాపు 25 వేల పక్కా ఇల్లు మంజూరు చేయించి నిరుపేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత దుద్దు కుంట శ్రీధర్ రెడ్డికే దక్కుతుం దన్నారు. అందులో భాగంగా పేదల నిర్మించుకున్న పక్కా ఇళ్ల బిల్లులు సకాలంలో అందజే యాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలో నిరుపేదలు నిర్మించుకున్న ఒక్క గృహాల ఇంటి బిల్లులను పరిష్కరిం చేందుకు శనివారం మండలంలోని తుమ్మల సచివాలయ పరిధి లోని గ్రామాలైన పుట్లవండ్లపల్లి, మలక వారి పల్లి , ఎగువ తండా, దిగువ తాండ మలక వారి పల్లి తుమ్మల, కొత్తపేట, సద్దులవాండ్లపల్లి వెంకటనారాయణ పల్లి ,సానే వారిపల్లి, బాలప్పగారిపల్లి,తదితర గ్రామాల్లో హౌసింగ్ అధికారులు, మండల ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో నిరుపేదలు నిర్మిం చుకున్న పక్కా ఇళ్లను పరిశీలించి, వారి సమస్యలను అధికారులు ప్రజాప్రతి నిధులు, ఎంతో ఓపికతో విని, అక్కడకక్కడే హౌసింగ్ సమస్యలు పరిష్కరించడంతో ఆయా గ్రామాల ప్రజలు, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రంగారెడ్డి, ఆదినారాయణ, ఎంపీటీసీలు లక్ష్మీపతి, నాగరాజు, మండల సచివాలయ కన్వీనర్ జయప్ప, మండల బూత్ కమిటీ కో కన్వీనర్ లక్ష్మీనారా యణ, వైఎస్ఆర్ సీపీ నాయకులు హనుమం తు రెడ్డి,హౌసింగ్ ఏఈ సుదర్శన్ యాదవ్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిదులు, పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సతీమణి భారతీరెడ్డి జన్మదిన వేడుకలు

**– పేదలకు ఉచితంగా నిత్యవ సరాలు పంపిణీ**



నల్లమాడ ,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి సతీమణి భారతి రెడ్డి జన్మదిన సందర్భంగా నల్లమాడలో వైఎస్ఆర్సిపి యువ నాయకులు టీ.డీ.కృష్ణ సుమన్ రెడ్డి (కిట్టు) ఆయన సోదరుడు టీడీకేశ వరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగానే పేదలకు క్రిస్మస్ పండుగ పురస్క రించుకొని 5 చర్చిలలో 150 మందికి నిత్యవ సర వస్తువులను ఆయా చర్చిలో వద్దకు వెళ్లి నిత్య అత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ వైయస్ భారతి రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తాము పేదలకు ప్రతి ఏడాది నిత్యావసర వస్తువు లతో పాటు ఆర్థిక సహాయం కూడా అంద జేయడం జరుగుతుం దన్నారు. అంతేకా కుండా నిర్భాగ్యులను ఆదుకునేందుకు తమ వంతు సహాయ సహ కారాలు అందించ నున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా ఎంతో మంది నిరాశ్రయులకు తమ వంతు సాయం అందించి వారికి చేదోడుగా బాసటగా ఉండడం జరుగుతుం దన్నారు. క్రిస్మస్ పండ గ సందర్భంగా పేదల కు నిత్యవసర వస్తువు లను వైయస్ భారతి రెడ్డి జన్మదిన సంద ర్భంగా పంపిణీ చేయ డం ఎంతో ఆనందంగా ఉందని ఆయా చర్చల పాస్టర్లు వారి దాతృ త్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టిడి కేశవరెడ్డి, మాజీ కన్వీనర్ రామాంజనేయులు, యూత్ నాయకులు కోనపల్లి నరసింహారెడ్డి, ఏ ఎన్ చంద్రశేఖర్ రెడ్డి, మహిళా నాయకురాలు చిన్నాదేవి, నరేందర్ రెడ్డి, గణేష్, కదిరిసాని ప్రకాష్, నారాయణస్వామి, రఫీ, లక్ష్మీనారాయణ, శ్రీరాములు, శంకర తదితరులు ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన..

**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** బుక్కపట్నం మండలం గూనిపల్లి గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీసత్యసాయి జిల్లా శాఖ కావేరి హాస్పిటల్ బెంగళూర్, పీస్ వెల్ఫేర్ సొసైటీ పుట్టపర్తి సంయుక్త ఆధ్వర్యంలో తాళ్లపల్లి బయా రెడ్డి సహకారంతొ గూనిపల్లి గ్రామం ప్రాథమిక పాఠశాలలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయడమైనది గుండెజబ్బులు శరీర ఎముకల జబ్బులు, మరియు సాధారణ జబ్బుల కు సంబంధించి 173 మంది గ్రామ ప్రజలకు పరీక్షలు నిర్వహించడం జరిగింది. శిబిరానికి హజరైన ప్రతి వ్యతి వ్యక్తికి మధుమేహ, రక్తపరీక్షలు నిర్వహించడమైనది. 26 మందికి ఈ సి జీ 2డి ఈ సి ఓ పరీక్షలు చేశారు. క్యాంప్ కు వచ్చిన వారిలో అవసరమైన వారికి ఉచిత మందులు అందచేయడం జరిగింది. పీస్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా 30 మందికి కంటి పరీక్షలు చేయడం జరిగింది. అత్యవసర చికిత్సలు అవసరమైన ఆర్థో, మరియు గుండె సంబంధిత సమస్యలున్న 05 మంది వ్యక్తులకు ఆరోగ్యశ్రీ పథకంలో ఉచితంగా చికిత్సలు అందించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఆర్సిఎస్ శ్రీ సత్య సాయి జిల్లా కార్యదర్శి జిబి.విశ్వనాథ రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ మెంబెర్స్ టి భయా రెడ్డి డా"కే రాజా డా" ప్రశాంత్ కుమార్ డా "సౌజన్య రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ బి.రమేష్ పాల్గొనడమైనది.



## నేడు తెలుగుదేశం శ్రేణుల బైక్ ర్యాలీ

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :

మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వ ర్యంలో నేడు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ జయచంద్ర తెలిపారు. ఒడిసి టౌన్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి తంగేడుకుంట పంచాయతీ మద్దకవా రిపల్లి వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించబడును. కార్యక్రమానికి నియోజ కవర్గ నలుమూలల నుండి నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున తప్పక హాజరై కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు.

## అన్ని దానాలలో అన్నదానం గొప్పది

**– అయ్యప్ప మాలధారుల అన్నదానానికి రూ.10వేలు విరాళం**

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : అన్ని దానాలలో అన్నదానం చాలా గొప్పదని, ఆకలితో ఉన్నవాడికి పిడికెడు ఆహారం అందించిన కలిగే తృప్తి వెలకట్ట లేనిదని, సుమారు 40 రోజులపాటు ఎంతో నిష్టతో అయ్యప్పను సేవించే మాలధారుల భోజన సౌకర్యార్థం వారి కోరిక మేరకు పదివేల రూపాయలు విరాళం అందించడం అందించడం తన అదృష్టంగా భాగ్యంగా భావిస్తున్నట్లు ధర్మవరం నియోజ కవర్గ సామాజికవేత్త గడ్డం రాజగోపాల్ తెలిపారు. శనివారం మలకవేముల క్రాస్ లోని ఆయన స్వగృహంలో కలసిన మలకవేముల క్రాస్ లోని అయ్యప్ప స్వామి మాలధారుల అభీష్టం మేరకు వారు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమా నికి తనవంతుగా విరాళం అందించి నట్లు ఆయన తెలిపారు.



## గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్న జడ్పీటీసీ



రొళ్ల, మేజర్ న్యూస్ :

తుమకూరు యూనివర్సిటీలో ఫిజిక్స్ ప్రొఫెసర్ రామకృష్ణ తన సొంత గ్రామం రొళ్ల మండలం పిల్లిగుండ్లు గ్రామంలో నూతనంగా నిర్మించిన గృహ ప్రవేశ కార్యక్రమంలో నియోజకవర్గం కుంచిటి వక్కలిగా సంఘము అధ్యక్షులు, స్థానిక రొళ్ల మండలం జడ్పీటీసీ అనంతరాజు, మండలం జేసీఎస్ కన్వీనర్ నాగేంద్ర, పాల్గొన్నారు. గృహప్రవేశంకు హాజరైన జడ్పీటీసీ, కన్వినర్‌కు ఘన స్వాగతం తో పూలమాల శాలువా కప్పి సన్మానం చేశారు. జడ్పీటీసీ వెంట ,ఆనంద్, మంజునాథ్, ,ఈరన్న, తిమ్మరాజు ఉన్నారు.

## పోగొట్టుకున్న లాప్ టాప్‌ను బాధితులకు అందజేసిన ఆర్టీసీ డ్రైవర్లు

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : చెన్నై నుండి పుట్టపర్తికి వస్తున్న ఆర్టీసీ బస్సులో దొరికిన ల్యాప్ టాప్ తో పాటు కొంత నగదు చేతి గడియారాలు బాధితులకి అందజేశారు. శనివారం చెన్నై నుంచి పుట్టపర్తికి వస్తున్న బస్సులో ప్రయాణించిన విజయ్ అనే ప్రయాణికుడు బస్సులో ల్యాప్ ట్యాప్, 200 నగదు, రెండు చేతి గడియారాలు బస్సులో మరిచిపోయాడు. పుట్టపర్తి డిపోకు వచ్చిన బస్సులో డ్రైవర్లు జి.ఆర్ బాబు, ఈవీఎస్ రెడ్డి డిపోలో డిసికి అందజేశారు. ప్రయాణికుడు విజయ్ కి సమాచారం అందించి పోగొట్టుకున్న వస్తువులను అందజేశారు. ప్రయాణికుడు విజయ్ ఆర్టీసీ డ్రైవర్ల నిజాయితీని మెచ్చుకొని హర్షం వ్యక్తం చేశారు. ఆ ఇద్దరి డ్రైవర్లను ఆయన అభినందించారు.

# వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం..

**– పాల్గొన్న కందికుంట వెంకటప్రసాద్ దంపతులు**



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని పంతు ల చెరువు పంచా యితీ ఇందుకూరుపల్లి గ్రామంలో శ్రీ వెంకటే శ్వర స్వామి కళ్యాణో త్సవ మహోత్సవం శనివారం గ్రామస్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామ స్తుల పిలుపు మేరకు శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్ర మంలో కదిరి తెలుగుదేశం పార్టీ ఇం చార్జ్ కందికుంట వెంకటప్రసాద్, యశోదదేవి దంపతులు పాల్గొ న్నారు. కళ్యాణోత్సవంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ అనంతరం కందికుంట వెంకటప్రసాద్ దంపతులకు గ్రామస్తులు పూల మాలలు దృశ్యాలతో సన్మానించారు. ఈ సందర్భంగా నే వెంకటేశ్వర స్వామి కళ్యాణ్ ఉత్సవమును తిలకించడానికి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సందర్భంగా అని గ్రామస్తులు భక్తులకు తీర్థ ప్రసాదముతో పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉత్తన్న, వైసీ వెంకటరెడ్డి, రమణా రెడ్డి, కుమార్, నాగార్జున, మహేష్, అంజినే యులు, టైలర్ రమణ తదితరులు పాల్గొన్నారు.


జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116


# అగ్రిగోల్డ్ బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**– కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్. షానవాజ్**



**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ముని సిపల్ కార్యాలయం ఎదుట సత్యాగ్రహ దీక్ష చేస్తున్న అగ్రిగోల్డ్ బాధితుల దీక్ష శిబిరం వద్దకు శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఎస్.షానవాజ్, పార్టీ నాయకులు వెళ్లి వారికి మద్దతు తెలిపారు. షానవాజ్ మాట్లాడు తూ కాంగ్రెస్ పార్టీ అగ్రిగోల్డ్ బాధితులకు అండగా ఉంటుందని, గత తొమ్మిది సంవత్సరాల క్రితం అగ్రిగోల్డ్ సంస్థ ప్రజల వద్ద నుండి వేల కోట్ల రూపాయలు మన రాష్ట్ర ప్రజల వద్ద నుండి సేకరించి ప్రజల కు లాభం వచ్చే విధం గా చేస్తామని మాయ మాటలు చెప్పి డబ్బు లు ఇవ్వకుండా మోసం చేయడం చాలా అన్యా యమ న్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో మాకు న్యాయం చేయ మని బాధితుల మొర పెట్టుకున్న వారికి న్యాయం చేయలేద న్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వైసీపీ ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేసి తాము పోగు చేసుకున్న డబ్బును వెనక్కి ఇస్తామని చెప్పి న వైసీపీ ప్రభుత్వం కూడా మోసం చేసిందని ఇంకా కేవలం ఈ ప్రభుత్వానికి కేవలం 3నెలలు మాత్రమే ఉందని కాబట్టి ఇప్పటికైనా చిత్తశు ద్ధితో బాధితులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరు పున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రి గోల్డ్ బాధితుల నియోజకవర్గ మహబూబ్ బాషా పట్టణ అధ్యక్షుడు మహబూ బ్ బాషా, ఖుదాబాకష్, అశ్రఫ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి నాగభూ షణం, మునికు మార్, కడిరప్ప, శౌకత్, ఇర్ఫాన్, పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పి వి సిద్దా రెడ్డి వారి కార్యాలయం నందు శని వారం ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి విడుదలైన రూ. 7.95 లక్షల రూపా యల చెక్కులను లబ్ధి దారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సహాయ నిధి నుండి ఆరోగ్యశ్రీ నందు కవర్ కానటువంటి వివిధ జబ్బులతో బాధపడుతూ ప్రైవే టు ఆసుపత్రి నందు చికిత్స తీసుకొన్న వారికి నేడు రూ.7.95 లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారు లకు అందజేయడం జరిగిందన్నారు. దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వైద్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి ప్రతి పేద వారికి కార్పొరేట్ అందించ డమే లక్ష్యంగా ఆరో గ్యశ్రీ పథకాన్ని ప్రవేశపె ట్టారన్నారు. ఈ పథకం ఎంతో మంది పేదవారి ప్రాణాల ను కాపాడగలిగిందన్నారు. తన తండ్రి అడుగు జాడల్లో జగన్మోహన్ రెడ్డి నడుస్తూ రూ.1000 రూపాయ లకు పైబడిన ప్రతి జబ్బుకు ఆరోగ్యశ్రీ వర్తింపజేస్తూ పేదవారి ఆరోగ్యానికి భరోసా ఇచ్చారన్నారు. పేదవారికి అండగా ఉండే సీఎం జగన్మోహన్ రెడ్డి కి ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతోపాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

# పరీక్షలంటే భయం వద్దు... ప్రశాంతంగా రాయండి

**– సాంఘిక సంక్షేమ శాఖ జెడి మధుసూదన్ రావు..**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** పదవ తరగతి ప్రధాన పరీక్షలు అంటే భయం వద్దని,, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ జేడి మధుసూదన్ విద్యార్థులకు సూచించారు. శనివారం సాయంత్రం ఐదు గంటల వరకు గుత్తి, ఉరవకొండ సహాయ సాంఘిక సంక్షేమ అధికారి విభాగాలలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న పదవ తరగతి విద్యార్థులకు స్టడీ క్యాంప్ కం మోటివేషనల్ క్లాస్ ను సబ్జెక్ట్ ఎక్స్పర్ట్స్ సలహాల మేరకు గుత్తి , ఉరవకొండ మండల కేంద్రాలలో నిర్వహించినట్లు తెలిపారు. మార్చి 2024 నందు పదవ తరగతి పరీక్షలకు హాజరు కాబోతున్న విద్యార్థులకు సలహాలు సూచనలను అందిస్తూ మరియు మానసిక ధైర్యాన్ని విడవరాదని సభకు హాజరైనటువంటి వారు విద్యార్థులకు సూచించారు. ముఖ్య అతిథిగా సాంఘిక సంక్షేమ శాఖ సంయుక్త సంచాలకులు ఎస్. మధుసూదన్ రావు హాజరై మాట్లాడుతూ పరీక్షలను ఎదుర్కొనబోతున్న టువంటి విద్యార్థులు భయాందోళన వీడి ఆత్మస్థైర్యంతో ప్రతి ఒక్క అంశమునూ నిరంతర అభ్యాసం చేయడంవల్ల మంచి మార్కులు సాధించవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ వసతి గృహ సంక్షేమ అధికారులు రాధిక, రామ్ మోహన్ పాల్గొన్నారు.

## హిందూపురం టౌన్ బిజేపి అధ్యక్షుడిగా నగేష్ బాబు



హిందూపురం మేజర్ న్యూస్: హిందూపురం టౌన్ బిజెపి అధ్యక్షుడిగా కర్ణం నాగేష్ బాబు ను నియ మిస్తున్నట్లుగా శనివారం నాడు బీజేపీ జిల్లా అధ్యక్షులు జి.ఎం. శేకర్ స్వామి అధికారకం గా ప్రకటించారు. ఈ సం దర్భంగా నాగేష్ బాబు మాట్లాడుతూ హిం దూపురం అధ్యక్షుడి గా నాకు బాధ్యతలు అప్పజెప్పిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి కి, జిల్లా అధ్యక్షులు జి.ఎం .శేకర్ స్వామి కి , హిందూపురం నియోజకవర్గంలో ఉన్న బీజేపీ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. బీజేపీ బలోపేతానకి ఎల్లపుడూ తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ..



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రములోని అశోక్, కవిత దంపతుల నివాసంలో శనివారం అయ్యప్ప స్వామి 18మేట్ల పడిపూజ పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహిం చారు. గురుస్వామి రొద్దం మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో గణపతి బజన మొదలు కొని, అమ్మవారి కీర్తనలు, శ్రీ రాముని పాటలు, లోకవీరం, అయ్యప్ప స్వామి భక్తి గీతాలు ఆలపించారు. అయ్యప్ప స్వామి పడిపూజ, సత్యమ జ్యోతి, అభిషేకాలు, అర్చనలు, హరీరవ రాసనం, జోలపాట వరకు భజనలు, దూపదీప నైవేద్యా లను వైబవంగా భక్తిశ్ర ద్ధలతో నిర్వహించారు. అయ్యప్ప మాల దారుల పాటలతో ప్రాంగనమంతా మారు మోగింది. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. దాదెం శరణ్య రెడ్డి, చలపతి, కేపి రామాం జనేయులు, ఓబు లేసు, వినోద్,జియో మహేష్, మని, బొండాల రమేష్, ప్రిన్స్, కృష్ణమూర్తి ,వేణు తదితరులు పాల్గొ న్నారు.



## తెలుగుదేశం పార్టీతోనే బీసీలకు న్యాయం..

**– తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కుంచిటిగ ఒక్కలిగ సాధికార సమితి అధ్యక్షులు పాండురంగప్ప**

అగళి మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా ఆగలి మండలం హల్లికెర గ్రామములో శుక్రవారం రాత్రి సీనియర్ నాయకులు సంపత్ కుమార్ వారి నివాసంలో బీసీల పో రుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ సాధికార సమితి అధ్యక్షులు వియం పాండురంగప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా పాండురంగప్ప మాట్లాడుతూ బీసీలకు న్యాయం జరగాలన్న బీసీలు అభివృద్ధి జరగాలన్న భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే బీసీ కులాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతారని లేకపోతే గత నాలుగున్నర సంవత్సర కాలంలో ఈ వైయస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి బీసీ కులాల పైన బీసీ నాయకుల పైన అక్రమ కేసులు బనాయించి అణాగదొక్కాలని కంకణం కట్టుకొని ఈ ప్రభుత్వం పని చేస్తోంది అని తెలిపారు. అందువల్ల రాబోయే రోజుల్లో బీసీ లందరూ ఒక్కతాటిపై వచ్చి మన మడకశిర నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని అలాగే నారాచంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేయాలని బీసీ కులాలందరూ కంకణం కట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ సింగల్ విండో డైరెక్టర్ రామన్న, రైతు కార్మిక కార్యకర్త గంగాధర్, శివారెడ్డి, సీనియర్ లీడర్ ముకుందప్ప, మాజీ చెరువు ఆయకట్టు అధ్యక్షులు రామన్న, మాజీ టిడిపి లీడర్ తిప్పేస్వామి,రంగనా తప్ప, శివన్న,నాగరాజ్, వార్డ్ మెంబర్ నాగరాజ్,దొడ్డ బీరప్ప, కాంతరాజ్, జయన్న,హరీష్, జగదీష్ గౌడ్,వీరన్న, లక్ష్మమ్మ, చెరువు ఆ యకట్టు అధ్యక్షులు గాయత్రమ్మ, లక్ష్మమ్మ, సీనియర్ నాయకురాలు నేత్రమ్మ,నాగేంద్రప్ప, సీనియర్ నాయకుడు కాటప్ప, లింగరాజు, పంచాయతీ మాజీ అధ్యక్షులు రంగనాథ్,నాగరాజు, వి శేఖర్ ఆయకట్టు మాజీ మెంబర్లు లక్ష్మమ్మ,అనితమ్మ,శారదమ్మ, పద్మావతి,తిప్పే స్వామి, మాలింగప్ప,చంద్రప్ప, దేవరాజు,లింగప్ప తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముదిగుబ్బలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కరించాలి : సిపిఐ



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: పట్టణంలో నానాటికి పెరుగుతున్న జనాభా అవసరాలకు, పట్టణీక రణకు తగు స్థాయిలో నీటి సరఫరా చేపట్టక పోవడం, తరచూ వివిధ కారణాల వలన త్రాగునీరు సక్రమంగా అందడం లేదని, ముఖ్యం గా గత నాలుగు వారాలుగా పట్టణంలో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొందని తక్షణమే అధికారులు త్రాగునీటి సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకో వాలని శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో మండల సిపిఐ కార్యదర్శి శ్రీనివాసులు కోరారు. సుమారు 20వేల జనాభా కలిగిన ముదిగుబ్బలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని స్థానిక గేటు కొట్టాలు, పాత ఊరు, బస్టాండు తదితర ప్రాంతాలలో నీటి సమస్య ఎదుర్కొంటున్నారన్నారు, గత్యంతరం లేని స్థితిలో ఆర్థిక భారమైన పేదలు నీటిని కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంద న్నారు. ధర్మవరం ఎమ్మె ల్యే కేతిరెడ్డి వెంకట్రా మిరెడ్డి ఆదేశాల మేరకు సుమారు 50 లక్షల రూపాయల వ్యయంతో అదనపు పైప్లైన్ ఏర్పాటు చేయ డం జరిగిందన్నారు. తద్వారా రెండు పైపులైన్లకు రెండు అధిక కెపాసిగలిగిన మోటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిని సమన్వయం చేసే సమయంలో ఏర్పడ్డ సాంకేతిక కారణాల వలన నీటి సరఫరా లో అవాంత రాలు నెలకొన్నాయని, ప్రస్తుతం సమస్య పరిష్కరించడం జరిగిం దని రెండు రోజుల లోగా పట్టణ ప్రజల నీటి సమస్య తీరుతుందని ఆయన తెలిపారు.

## వైయస్సార్ ప్రభుత్వంను నిరుద్యోగులు నమ్మే పరిస్థితిలో లేరు..

**– టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ నరసింహ**



అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : రాష్ట్రంలో నిరుద్యోగులను విద్యార్థులను పూర్తిగా మోసం చేసిన ప్రభుత్వం వైయస్సార్ ప్రభుత్వం ఎందుకంటే నాడు పాదయాత్రలో అండగా ఉంటాను అని చెప్పిన జగన్ రెడ్డి గడిచిన నాలుగు సంవత్సరాలలో ఎటువంటి ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా నిరుద్యోగ జీవితాలతో చలగాట మాడటం చాలా బాధాకరం మరి ప్రతి సంవత్సరం జనవరిలోనే జాబ్ క్యాలెండర్ తో ఉద్యోగాలు కల్పిస్తానని మాట ఇచ్చిన జగన్ రెడ్డి ఇంతవరకు ఎటువంటి నోటిఫికేషన్లు కూడా వదలకుండా త్వరలో 3 నెలల తర్వాత జరిగే సార్వత్రిక ఎన్నికల వస్తున్న తరుణంలో మరి ముఖ్యమంత్రి అవ్వాలనే ఒక స్వార్థంతో నిన్నటి రోజున గ్రూప్ 1 గ్రూప్ 2 నోటిఫికేషన్ పోస్టులు విడుదల చేయడం విడ్డూరం ఎందుకంటే 2022లో 1600 గ్రూప్ పోస్టులతో ఏపీపీఎస్సీ ద్వారా భర్తీ చేస్తామని చొప్పి ఈ ప్రభుత్వం నేడు కేవలం 110 పోస్టులతోనే సరిపెట్టాలని అనుకోవడం అంతేకాక నిన్నటి రోజున వదిలిన నోటిఫికేషన్ లకు ప్రిలిమ్స్ పరీక్షలతో సర్దిపెట్టుకొని ఎలక్షన్ తర్వాత మెయిన్స్ పరీక్షలు పెట్టీ ఉద్యోగాల ఇవ్వాలనుకోవడం దారుణం ముఖ్యంగా గ్రూప్స్ ఉద్యోగాలకు సంబంధించి సిలబస్ లో కూడ ఎటువంటి మార్పు లేకుండా పాత సిలబస్ ప్రకారం పరీక్షలూ నిర్వహించాలని అనుకోవటం చాల నిరుద్యోగులకు నిరాశను మిగులుస్తుంది. కాబట్టీ ఇటువంటి నోటికేషన్లు వాళ్ళ నిరుద్యోగులు నిన్ను నమ్మే పరిస్థితిలో లేరు. రాబోయే ఎన్నికల్లో నారాచంద్రబాబు గారు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడుతుంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించి వారి బంగారు భవిష్యత్ కు గ్యారెంటీ అనీ రాష్ట్ర ప్రజలు కోరుతున్నారని తెలిపారు.

## వ్యవసాయ కార్మిక సంఘం మహాధర్నాను జయప్రదం చేయాలి



**రాయదుర్గం టౌన్ న్యూస్ :** వియవాడ ధర్నా చౌక్ లోజరుగుతున్న వ్యవసాయ కార్మిక సంఘం మహాధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ రాయదుర్గం నియోజకవర్గం కార్యదర్శి నాగార్జున పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి జిల్లా ఉన్నప్పుడు అనంతపురం జిల్లా నార్పల మండలం బండ్లపల్లి గ్రామం ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ,యూపీఏ చైర్పర్సన్ సోనియా గాంధీ ప్రారంభించారు. వ్యవసాయ కార్మిక కుటుంబానికి 100. రోజులు పని దినాలు కల్పిస్తూ వచ్చినఈ మొదటి చట్టం..ఈ చట్టం వల్ల చాలామంది నిరుపేదలు లబ్ధి పొందారు కానీ ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తగ్గిస్తూ ఉందని తెలిపారు. రూ. 110. 56 కోట్ల ఉపాధి హామీ వేతనాలు బకాయిలు ఉన్నాయని స్వయాన కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి తెలిపారు ఒక ప్రశ్నకు ఆమె లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారని, 2023 నవంబర్ 29 వరకు ఏపీకి110.56 కోట్లు వేతనాలు సంబంధించిన బకాయి పెండింగ్లో ఉన్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి కార్మికులకు ఇవ్వాల్సిన వేతనాలు సంబంధించి డబ్బులు సకాలంలో ఇవ్వడం లేదు.దీనివలన అనేక మంది ఉపాధి కూలీలు ఇబ్బంది పడడం జరుగుతోంది 2009లో యూపీఏ 2 ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ పథకానికి సరైన నిధులు కేటాయించకపోవడం బాధాకరమన్నరు. ఈ చట్టం ప్రారంభంలో 90 శాతం నిధులు కూలీలు చేయగలిగే పనులకు నిధులు కేటాయించారు. కానీ ఇప్పుడు కూలీలు ప్రారంభ దశలో 80 రూపాయలు ఈ పథకం దేశవ్యాప్తంగా 715 జిల్లాల్లో 2,69,520 పంచాయతీల్లో ఈ పథకం అమలు జరుగు తున్నది. సుమారు 16 కోట్ల కుటుంబాలకు జాబ్ కార్డు ఇచ్చారు. ప్రస్తుతం 80 రూపా యలు 245 కూలీ పెంచారు కానీ కేంద్రం 90 శాతం ఉన్న పనులను 80% కుదించి మెటీరియల్ కాంపోనెంట్ 40% పెంచి కాంట్రాక్ట్ జోబులు నింపి పేదల కడుపు కొడుతున్నారు కావున కేంద్ర ప్రభుత్వం పేదల కోసం వచ్చిన ఈ చట్టానికి కేంద్రం చేయూతనిస్తూ బడ్జెట్ పెంచి పేద కూలీలను ఆదుకోవాలని కేంద్ర ప్రభు త్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా కార్యదర్శి. సహాయ కార్యదర్శి గురుస్వామి, నరసింహులు, రైతు సంఘం తాలూకా కార్యదర్శి తిప్పేస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం నాగరాజు, మహిళా సంఘం నాయకురాలు పార్వతి పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న కాస్మోటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలి

**– ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ కుళాయి స్వామి**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసంత గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా హాస్టల్లో సర్వేలో భాగంగా ప్రతిరోజు జిల్లా వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు హాస్టల్ సర్వేలు చేస్తూ హాస్టల్ నిద్రలు చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగా శనివారం అనంతపురం నగరంలో ఈరోజు డి ఆర్ డి ఏ వద్ద ఉన్న ఎస్సీ హాస్టల్ లో సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య ,కుల్లాయిస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు గత సంవత్సరం డిసెంబర్ నుండి ఇప్పటివరకు కాస్మోటిక్ చార్జీలు రాష్ట్ర ప్రభుత్వం అందించలేదని తెలిపారు ఒక్కో విద్యార్థికి 150 రూపాయలు చొప్పున ప్రతినెల చెల్లించేవారు అలా జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పెండింగ్లో ఉన్న కాస్మోటిక్ ఛార్జీలు 1కోటి50 లక్షల రూపాయలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్లో మెనూ మాత్రం విపరీతం గా పెంచారు కానీ పెరిగిన ధరలకు అను గుణంగా మెస్ చార్జీలు పెంచలేదని తెలిపారు. ప్రస్తుతం ఇస్తున్న మెస్ చార్జీలు 1200 విద్యార్థులకు ఏమాత్రం సరిపోవని పెరిగిన ధరలకు అను గుణంగా మెస్ ఛార్జీలను 1800 కు పెంచాలని డిమాండ్ చేశారు. హాస్టల్లో మరమ్మతుల కోసం నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశా ఇంత వరకు ఒక్క రూపాయి విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని తెలిపారు తక్షణమే హాస్టల్ మరమ్మత్తుల కోసం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పేద మధ్యతరగతి విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ఈ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఈనెల 20వ తేదీన కలెక్టరేట్ కార్యాలయం దగ్గర మహా ధర్నా కార్యక్రమానికి పిలుపునిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర సహాయ కార్యదర్శి మంజు, నగర నాయకులు పవన్ సామ్యూల్, పాల్గొన్నారు.

## డిమాండ్లను పరిష్కరించకపోతే తిరుగుబాటు చేస్తాం

**– ఉమ్మడి అనంత జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** సర్పంచుల అధికారాలను వైసీపీ ప్రభుత్వం తుంగలో తొక్కిందని సర్పంచుల డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని ఉమ్మడి అనంత జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్ తెలిపారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో వారు సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులతో పాటు ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు ల ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. తదుపరి వారు మాట్లాడుతూ టిడిపి హయాంలో గ్రామీణ ప్రాంతాలలో ఎంతగానో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, వైసిపి పాలనలో గ్రామాల అభివృద్ధి లేక కుంటుపడుతున్నాయని తెలిపారు. గ్రామాలలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీలు గుంతల మయమైన మట్టిరోడ్లే ఉండడం దారుణమన్నారు. అదేవిధంగా వీధిలైట్లు లేక వీధులన్నీ అంధకారంలో ఉండడం ప్రభుత్వానికి పట్టలేదా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇటీవల 14, 15 ఆర్థిక ఫైనాన్స్ నిధులను కూడా లాగేసుకొని నవరత్నాల పథకాలకు వాడుకోవడం సమంజసమేనా అని తెలిపారు. గ్రామాలు అభివృద్ధి కావాలంటే తప్పకుండా తెలుగు దేశం పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్ సభ్యుడు ఇస్మాయిల్, ఉమ్మడి జిల్లా సర్పంచుల సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి ముత్యాలప్ప, నియోజకవర్గ కన్వీనర్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ మద్దిలేటి, నాయకులు నాగూరు హుస్సేన్, రామాంజనేయులు, మాజీ సర్పంచులు, మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# సామాన్యులకు అందుబాటులో తాహ బ్యూటీ ట్రెండ్

**-సందర్శించిన జబర్దస్త్ టీం**
**-భారీ ఎత్తున తరలివచ్చిన అభిమానులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** అన్ని వర్గాల మహిళలకు పురుషులకు సైతం సరసమైన ధరకే తాహా బ్యూటీషియన్ ట్రెండ్ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని జబర్దస్త్ టీం పేర్కొంది. ధర్మవరం పట్టణంలోని పుట్టపర్తి రోడ్డు నందు డాక్టర్ మాలిక, ఆనంద్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన తాహా బ్యూటీ ట్రెండును శనివారం జబర్దస్త్ టీం ఇమ్మానుయేల్ వినోదిని మోహిని నెమలి రాజులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇక్కడ ఏర్పాటు చేసిన తహ బ్యూటీషియన్ ట్రెండును చూసి ఆశ్చర్యపోయారు. ఎంతో అధునాతనంగా మగవాళ్లకు ఇచ్చే విధంగా ఏర్పాటు చేసిన ఈ బ్యూటీషియన్ సందర్శించడం ఆనందింప చేస్తోందన్నారు. వినోదిని మాట్లాడుతూ అన్ని వర్గాలకు బ్యూటీషియన్ ఏర్పాటు చేయడం వల్ల ఆ వర్గ ప్రజలకు మరింత అందాన్నిచ్చినట్లు అవుతుందన్నారు. వివాహాలకు ప్రత్యేక ఫంక్షన్లకు ఈ బ్యూటీషియన్ ఫ్రెండ్స్ ను సందర్శించి మరింత అందాన్ని పెంచుకోవాలని వారు కోరారు. మహిళల కే కాకుండా పురుషులకు కూడా బ్యూటీ గా తయారు చేయడానికి తాహ బ్యూటీషియన్ అన్నివేళలా అందుబాటులో ఉంటుందన్నారు. ఇమ్మానియేల్ వినోదిని మాట్లాడుతూ కుటుంబ సమేతంగా సందర్శించి కొంత సమయం వినోదాన్ని కూడా పొందవచ్చు అన్నారు. అందుకు గల ఏర్పాట్లు యాజమాన్యం కల్పించడం చూస్తుంటే ఎక్కడ లేని విధంగా ఇక్కడ సకల సదుపాయాలు కల్పించారన్నారు. తాహా బ్యూటీ ట్రెండ్స్ ను ఒక ధర్మవరంలోనే కాకుండా మిగిలిన ప్రాంతాలలో కూడా ఏర్పాటు చేసినందుకు తామెంతో గర్వపడుతున్నామన్నారు. ధర్మవరం పట్టణంతోపాటు ప్రాంతాలకు చెందిన మహిళలు పురుషులు భారీగా వచ్చి తహ బ్యూటీ పార్లర్ ని సందర్శించి వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. జబర్దస్త్ టీం ధర్మవరం పట్టణానికి వచ్చిందన్న వార్త తెలుసుకున్న పట్టణవాసులు భారీ ఎత్తున చేరుకొని వారితో కరచాలనం చేశారు. జబర్దస్త్ టీం కూడా స్థానిక ప్రజలతో కలిసిపోయి తమ ఆనందాన్ని పంచుకున్నారు.

# లేపాక్షి మండల బిజేపి అధ్యక్షుడిగా ఎం. నరసింహమూర్తి



**లేపాక్షి మేజర్ న్యూస్:** –లేపాక్షి మండలం బిజెపి అధ్యక్షుడిగా ఎం. నరసింహ మూర్తి నియమిస్తున్నట్లుగా శనివారం నాడు బీజేపీ జిల్లా అధ్యక్షులు జి.ఎం. శేకర్ స్వామి అధికారకంగా ప్రకటించారు. ఈ సందర్భంగా నరసింహా మూర్తి మాట్లాడుతూ మండల అధ్యక్షుడి గా నాకు బాధ్యతలు అప్పజెప్పిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి కి, జిల్లా అధ్యక్షులు జి. ఎం .శేకర్ స్వామి కి , హిందూపురం నియోజకవర్గంలో ఉన్న బీజేపీ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు.మండలం లో బీజేపీ పార్టీ బలోపేతానకి ఎల్లపుడూ తనవంతు కృషి చేస్తానని తెలిపారు